**ఇదంతా వారి చలవే..**

రాజేంద్రప్రసాద్ .. కొన్ని దశాబ్దాల పాటు తెలుగు తెరపై హాస్యాన్ని పరిగెత్తించిన కథానాయకుడు. అప్పుడు హీరోగా ఆయన ఎంత బిజీగా ఉండేవారో .. ఇప్పుడు కేరక్టర్ ఆర్టిస్టుగా అంతే బిజీగా ఉన్నారు. అలాంటి రాజేంద్రప్రసాద్ తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తన కెరియర్ గురించిన అనేక విషయాలను ఆయన ప్రస్తావించారు.



# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక



**గాయం... ఆపై సర్జరీ...**

మహిళా దినోత్సవం సందర్భంగా నటి రాధిక సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన జీవితంలో క్లిష్ట పరిస్థితులను ఆమె తన పోస్ట్ లో వివరించారు. మహిళలు ఎప్పుడూ మనోధైర్యం కోల్పోకూడదని, ఎన్ని సమస్యలు వచ్చినా ధైర్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఇటీవల ఓ షూటింగ్ లో తన మోకాలికి గాయమైందని వెల్లడించారు



సూర్యాపేట | ఆదివారం | 09-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 20 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఎస్సారెస్పీ కాల్వలో పడిన కారు..

**- మృతదేహాల వెలికితీత**

- కుటుంబంతో కలిసి కారులో స్వగ్రామానికి బయలుదేరిన ప్రవీణ్
- మధ్యలో ఛాతి నొప్పి రావడంతో చికిత్స కోసం హన్మకొండకు యూటర్న్
- యూటర్న్ తీసుకునే సమయంలో అదుపుతప్పి ఎస్సారెస్పీ కాలువలో పడిన కారు
- కృష్ణవేణిని కాపాడిన స్థానికులు

2




## రేవంత్ రెడ్డికి మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ

- ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని విజ్ఞప్తి
- అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పారని గుర్తు చేసిన మంద కృష్ణ
- గ్రూప్స్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించవద్దని విజ్ఞప్తి



2

## మహిళా సమృద్ధి యోజనను త్వరలో అమలు చేస్తాం

- అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ
- మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్న రేఖా గుప్తా

2



## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు

# ప్రభుత్వం అండగా ఉంటుంది

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు

**- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుంది**

- మహిళలు రాణించాలంటే చదువుకోవాలన్న రేవంత్ రెడ్డి
- మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడి
- అవకాశం ఇస్తే మహిళలు నిరూపించుకుంటారని వ్యాఖ్య
- ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయింది
- మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదారబాద్,మార్చి8,(నిజం చెపుతాం) ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని గత బీఆర్ఎస్ పాలననుద్దేశించి వ్యాఖ్యానించారు. ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు. పరేడ్ గ్రౌండ్లో కనిపిస్తోందన్నారు సీఎం రేవంత్ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ సమావేశంలో నిర్ణయించామన్నారు.ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టమేమీ కాదని రేవంత్ వ్యాఖ్యానించారు.65 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు.

➤ మిగతా 2వ పేజిలో..

## పదేళ్లలో మహిళల భద్రతకు

# ప్రాధాన్యతనిచ్చాం

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ



న్యూఢీల్లీ,మార్చి8,(నిజం చెపుతాం) తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారుముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు.



## భక్తుల రద్దీని దృష్టి పెట్టుకొని

# రైలును నడపాలి

**- అశ్వినీ వైష్ణవ్కు పొన్నం ప్రభాకర్ లేఖ**

- కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపండి
- శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళుతున్నారన్న మంత్రి
- పదేళ్లుగా రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి

తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండుసార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళుతోందని ఆయన అన్నారు.

## శ్రీవారి తెప్పోత్సవానికి

# ముస్తాబైన తిరుమల...

- మార్చి 9 నుండి 13 వరకు తెప్పోత్సవాలు.
- పుష్కరిణిలో తెప్పపై శ్రీవారి విహారం.
- భక్తులకు కనువిందు చేసేలా అలంకరణలు.
- మూడు రోజుల పాటు మలయప్పస్వామి తెప్పోత్సవం.
- కొన్ని ఆర్జిత సేవలు రద్దు.



తిరుమల, 2025 మార్చి 8: తిరుమలలో శ్రీవారి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు సర్వం సిద్ధమైంది. మార్చి 9 నుండి 13 వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామి పుష్కరిణిలో స్వామి, అమ్మవార్లు తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.ఈ ఉత్సవం కోసం పుష్కరిణిని సుందరంగా అలంకరించారు. ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేకంగా తెప్పను ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగించనున్నారు. తెప్ప చుట్టూ షవర్ల ద్వారా నీటిని జల్లే ఏర్పాటు చేశారు. భద్రతా సిబ్బంది పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయగా, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.తెప్ప అంటే పడవ. పడవలో శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తమిళంలో దీనిని 'తిరుపల్లి ఓడై తిరునాళ్' అని, తెలుగులో 'తెప్ప తిరునాళ్లు' అని పిలుస్తారు. తిరుమలలో తెప్పోత్సవాలు ప్రాచీన కాలం నుండి జరుగుతున్నాయని చరిత్ర చెబుతోంది. శ్రీ సాళువ నరసింహరాయలు 1468లో పుష్కరిణి మధ్యలో నీరాళి మండపాన్ని నిర్మించి, తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. 15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య ఈ ఉత్సవాలను కీర్తించారు. వేసవి ప్రారంభంలో వెన్నెల వెలుగులో స్వామివారిని ఊరేగించడం భక్తులకు కనువిందు చేస్తుంది.

## ఎస్ఎల్బీసీ వంటి క్లిష్టమైన సొరంగ

# ప్రమాదం ఎక్కడా జరగలేదు

**- సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి - చివరి 50 మీటర్లలో సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తున్నాయని వెల్లడి - రోబోలతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నట్లు వెల్లడి - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



ఇప్పటి వరకు జరిగిన సొరంగ ప్రమాదాల్లో ఎస్ఎల్బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని ఆయన అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని తెలిపారు. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## తెలంగాణ ప్రయోజనాల కోసం

# అందరం ఏకం కావాలి

- తెలంగాణ ఎంపీలతో మల్లు భట్టి విక్రమార్క సమావేశం
- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ
- హాజరైన అసదుద్దీన్ ఒవైసీ
- బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు
- కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించుదామన్న భట్టి
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2



# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉంటుంది

**మొదటిపేజీ తరువాయి..**

పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30 లక్షల జతల యూనిఫాం కుట్టించే పని మహిళలకే అప్పగించామన్నారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. అంతేగాక, ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులుగా మహిళలు అవుతున్నారని సీఎం రేవంత్ చెప్పారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కేబినెట్ లో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని ఇవాళ సీతక్క సురేఖ మంత్రులు అయ్యారని తెలిపారు. 33 శాతం మహిళలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలు అవుతారన్నారు..మహిళల్లో నైపుణ్యం ఉన్న వారిని ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి గెలిపిస్తామన్నారు సీఎం రేవంత్ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియా గాంధీ కృషి చేశారని సీఎం రేవంత్ తెలిపారు. ఇందిరమ్మ అమ్మా అన్నారు.. ఎన్టీఆర్ను అన్నా అన్నారు.. నన్ను రేవంత్ అన్న అంటున్నారని చెప్పుకొచ్చారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా అని మహిళలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రసంగం అనంతరం 28 లక్షల సభ్యులకు రూ.23 వేల కోట్ల చెక్కును సీఎం రేవంత్ అందజేశారు.ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. "ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్లో కనిపిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదు.65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా" అని సీఎం అన్నారు.

# తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలి

**- ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్లోని ప్రజాభవన్లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన తెలంగాణ ఎంపీల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క ఎంపీలందరికీ నిన్ననే ఆహ్వానం పంపించారు.

# ఎస్సారెస్పీ కాల్వలో పడిన కారు.. మృతదేహాల వెలికితీత

తెలంగాణలోని వరంగల్ జిల్లా ఎస్సారెస్పీ కాలువలో కారు పడిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనలో భార్య మాత్రమే ప్రాణాలతో బయటపడింది. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ తన భార్యకుమారుడు, కుమార్తెతో కలిసి కారులో హన్మకొండ నుండి వారు స్వగ్రామానికి బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు చేరుకున్నప్పుడు ప్రవీణ్కు ఛాతిలో నొప్పి వచ్చింది.దీంతో, ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి వారు వరంగల్ తిరిగి వెళ్తుండగా, యూటర్న్ తీసుకునే సమయంలో ప్రమాదవశాత్తు కారు ఎస్సారెస్పీ కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో రెండేళ్ల కుమారుడు సాయివర్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాలువలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు రక్షించారు. ప్రవీణ్, నాలుగేళ్ల కుమార్తె చైత్రసాయి గల్లంతయ్యారు. వారి కోసం గాలిస్తుండగా, ప్రమాదం జరిగిన ప్రాంతానికి 200 మీటర్ల దూరంలో వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. అనంతరం కారును బయటకు లాగి మృతదేహాలను వెలికితీశారు.కుమారుడి మృతదేహాన్ని ఎత్తుకొని కృష్ణవేణి విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని కలచివేసింది. ప్రవీణ్ ఎల్విన్ డెవలప్మెంట్ ఆఫీసర్గా పనిచేస్తున్నారు. సహాయక చర్యల్లో భాగంగా మృతదేహాల గాలింపు చేపట్టేందుకు కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# సామర్లకోట మున్సిపాలిటీలో అధ్వానంగా మారిన మున్సిపాలిటీ పారిశుధ్యం

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారయింది. ఎక్కడ చూసిన చెత్తకుప్పలు, మేజర్ డ్రెయిన్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిండుకుని దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. దానికి తోడు మురుగు జలాలు చూడవలసిన సిబ్బంది చేతులకు గాజులు తొడుక్కుని ప్రవర్తిస్తూ నడుచుకొంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అనివార్య పరిస్థితుల నిత్యం జరగడంతో, పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న, ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుందని దానితో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. సామర్లకోట పట్టణ పరిధిలోని నాలుగో వార్డు, 6వ వార్డుల పరిధిలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. మేజర్ డ్రెయిన్ లలో ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా నిండుకోవడంతో మురుగు జలాలు ముందుకు ప్రవహించడం లేదు. దానితో విపరీతమైన దుర్గంధం అనారోగ్య సమస్యలను స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారు. దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాలకు క్రమ పద్ధతిలో పారిశుధ్య కార్మికులు చెత్త తొలగింపు పనులు చేపట్టకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ వార్డులో మాత్రమే కాకుండా పట్టణంలో బ్రౌన్ పేట, బలుసుల పేట, సంగీతరామపేట, పెన్షన్ లైన్, తెలుకుల వీధి, సాయి నగర్, జగనన్న కాలనీ వంటి అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్య అధికమవుతుందని స్థానికులు తెలిపారు. దీనిపై మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించి పట్టణంలో పారిశుధ్య చర్యల మెరుగునకు చర్యలు చేపట్టి, ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కోకుండా చూడాలని సామర్లకోట పట్టణ ప్రజలు కోరుతున్నారు.





# రేవంత్ రెడ్డికి మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు రాష్ట్రంలో అన్ని రకాల ఉద్యోగ నియామక పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు.ఈ నెల 12వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. అంతలోనే గ్రూప్ ఫలితాల వెల్లడి తేదీలను ప్రకటించడం సరైంది కాదని ఆన్నారు. దీనివలన ఎస్సీలకు మళ్లీ అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు..

# చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:08 చిలకలూరిపేట : పట్టణంలోని స్థానిక విశ్వనాధ థియేటర్ ఆవరణలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుక్రవారం నాడు ఇఫ్తార్ విందునుఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదనీ, ఈ మాసంలో ముస్లిలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి సమాజం లో ప్రతి ఒక్కరినీ సుఖ సంతోషాలతో జీవించాలని అందరు ఐకమత్యం తో మెలగాలని సోదర భావంతో ఉండలని, ఆ అల్లాను వేడు కుంటారని అన్నారు, విశ్వమానవాళి శాంతికి రంజాన్ ప్రతీక అని వారు పేర్కొన్నారు.





# అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ

అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. ఎన్నికల సమయంలో అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ హామీని త్వరలో నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టో హామీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సహాయం పథకాన్ని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం అమలు పర్యవేక్షణకు తన నేతృత్వంలోని ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీలో ఆశిష్ సూద్, పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదుకు ప్రత్యేకంగా వెబ్ పోర్టల్ను అందుబాటులోకి తెస్తామని ఆమె తెలిపారు.

# డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో తెలుగు మహిళల్ని పురుషులకు సమానంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:08చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్ లో ఎక్కువ మంది మహిళలు ఉండటం గర్వించాల్సిన విషయమని, సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, పేరుపేరునా మహిళలకు అభినందనలు తెలియచేస్తున్నానని మాజీమంత్రి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్ గా గతంలో 8 మంది గెలిస్తే, వారిలో 7 గురు మహిళలే ఉన్నారని, అందరూ కూడా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించేవారే కావడం సంతోషించాల్సిన విషయమన్నారు. పురుషులతో సమానంగా అన్ని సాధించాలనే సత్సంకల్పంతో రాష్ట్ర మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగుతున్నారని, వారిని అమితంగా గౌరవించే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పుల్లారావు తెలిపారు. ఆయన ముందుచూపుతో ఆలోచించి డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేసి, కుటుంబాలే మహిళలపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చారని మాజీమంత్రి చెప్పారు. దేశం గర్వించే స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళలు తమ పనితీరుతో ముందుకు సాగుతున్నారన్నారు. మహిళల్ని ఆర్థికంగా, సామాజికంగా అగ్రస్థానంలో నిలిపేలా, పారిశ్రామికవేత్తలుగా వారు ఎదిగేలా చంద్రబాబు ఎంతో చొరవ తీసుకున్నారన్నారు. తెలుగు యువతులు ఐటీ సహా, అన్ని రంగాల్లో ప్రపంచస్థాయిలో రాణించడానికి కారణం చంద్రబాబు దూరదృష్టేనన్నారు. డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తుల్ని ఆన్ లైన్లో విక్రయించే కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించడం అభినందించాల్సిన విషయమన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెద్ద పెట్టుబడి అని, ఆయన పాలనకు మోదీ సహాయసహకారాలు లభించడం, పవన్ కల్యాణ్ చేదోడుగా నిలవడం రాష్ట్రానికి శుభసూచకమన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా డ్వాక్రా గ్రూపుల్ని ప్రోత్సహిస్తున్నామని, డ్వాక్రామహిళలు కూడా రాష్ట్రాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్భంగా డ్వాక్రా బజార్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జంగా కృష్ణమూర్తి, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ 'గో' రవాణా ను అడ్డుకున్న జంతు ప్రేమికులు



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): అక్రమంగా గోవులను రవాణా చేస్తున్న వాహనాన్ని కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణంలో జంతు ప్రేమికులు %d% హైందవ వీర్, బీజేపీ సభ్యులు కలిసి అడ్డుకొని పెద్దాపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. వెంటనే స్పందించిన పెద్దాపురం ఎస్ఐ మౌనిక ఆ వాహనంపై కేసు నమోదు చేసి అందులో ఉన్న 9 గోవులను శ్రీమతి మాగాపు పాపయమ్మ కామదేను చారిటబుల్ ట్రస్ట్ ఏ గోశాల పి వేమవరం కు తరలించారు. వెంటనే స్పందించి గోమాతలను కాపాడిన ఎస్సై మౌనిక ను హిందూ సంఘాలు , గో ప్రేమికులు అభినందనలు తెలియపరిచారు. గోవుల విషయంలో హిందూ సంఘాలు ఏకంకావాలని వారు పేర్కొన్నారు. అక్రమ రవాణాను జంతు ప్రేమికులు అయిన వంగలపూడి, చెరుకూరి రవి, గొల్లపూడి సునీల్, వరప్రసాద్, అల్లు ప్రసాద్(బీజేపీ సామాజిక కార్యకర్త), ఐటీసీ కృష్ణ లు అడ్డుకున్నారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

# బెరాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మచిలీపట్నం,మార్చి8,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం బెరాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక రైతు బజార్లో జరిగిన కార్యక్రమంలో 180 మంది మహిళలకు నూతన వస్త్రాలతోపాటు పండ్లు పంచి పెట్టారు.అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు కిరణ్ పాల్ మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవటం మన సాంప్రదాయం అని చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు.ఉద్యోగాలలో సైతం పురుషులకు ధీటుగా ఉన్నత స్థానాలలో ఎదుగుతున్నారని గుర్తుచేశారు.అలాగే రైతు బజార్లో కూడా పెద్ద సంఖ్యలో మహిళలు వ్యాపారాలు చేసుకుంటూ జీవనో పాధి సాగిస్తున్నారని ప్రశంసించారు.తెల్లవారు ఝామున నాలుగు గంటలకే వ్యాపార నిమిత్తం బయలుదేరి బందరు రైతు బజారుకు వస్తున్నారంటే వారు ఎంత కష్ట పడుతున్నారో అర్థం అవుతోందని చెప్పారు.స్త్రీ శక్తి ఎప్పటికీ గొప్పదే నని,వారిని గౌరవించుకోవడం మన ధర్మమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొర్రిపాటి గోపీచంద్,పి.వి.ఫణి కుమార్,వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు,రైతుబజార్ మేనేజర్ లంకె బలి చక్రవర్తి,నాగిసెట్టి దానియల్,బి. శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.



# సరుబుజ్జిలిలో దువ్వాడ పైజనసేన నేతల ఫిర్యాదు



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(శ్రీకాకుళం జిల్లా): శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం ఆమదాలవలస నియోజకవర్గం, సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ లో స్థానిక జనసేన మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్ కార్యకర్తలతో కలిసి దువ్వాడ శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వారితో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు తులగపు ధనుంజయ్, సంఘంశెట్టి తేజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు పేడాడ రమణ, బొగ్గు అప్పలరాజు, గొల్లపల్లి శ్రీధర్, సతివాడ రామకృష్ణ, మురాల మిన్నారావు, మండల నాయకులు బాణాన భార్గవ్, గదిలి రమణ, నారాయణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేట డివిజన్ ఆఫీస్ నందు గా బాధ్యతలు స్వీకరించిన:వై. ఏడుకొండలు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్ ) మార్చి : 08 చిలకలూరిపేట లో విద్యుత్ శాఖ ఏడిఇ గా చేసిన వై. ఏడుకొండలు పదోన్నతిపై గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా,టిడ్కో గృహ సముదాయం వద్ద గల డివిజన్ ఆఫీస్ నందు బాధ్యతలు చేపట్టారు. చిలకలూరిపేట లో లోగడ లోవోల్టైజ్ సమస్యలను పరిష్కరించి ట్రాన్స్ఫార్మర్ లు ఎక్కడికక్కడ పెట్టించి ట్రాన్స్ఫార్మర్ల కొండలు గా పేరు తెచ్చుకున్నారు. టౌన్ లో ఇండోర్ సబ్ స్టేషన్స్ సుబ్బయ్య తోట, కృష్ణనగర్ సబ్ స్టేషన్స్ తిమ్మాపురం, అవిసాయపాలెం సబ్ స్టేషన్స్ పెట్టించుటకు అప్పటి మంత్రివర్యులు ప్రత్తిపాటి పూల్లారావు ద్వారా శాంక్షన్ చేయించారు.

# సాంకేతిక రంగాల్లో సైతం రాణిస్తున్న మహిళలు

**- డాక్టర్ ఆశాలత**

మచిలీపట్నం,మార్చి8,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.నేటి మహిళలు ఆర్థిక,సాంకేతిక,రాజకీయ రంగాలలో రాణిస్తూ,సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మచిలీపట్నం మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత పేర్కొన్నారు.హ్యూమామిటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆశా లత మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటంలో సైతం మహిళలు ముందుంటున్నారని ప్రశంసించారు.అలాగే రాజకీయాల్లో కూడా మగ వారితో సరిసమానంగా నిలుస్తూ దుసుకువెళు తున్నారని కొనియాడారు.దేశంలో గొరవ ప్రదమైన రాష్ట్రపతి హోదాలో ద్రౌపతి ముర్ము వున్నారని గుర్తు చేశారు.రాజకీయాల్లో కూడా మంత్రులుగా ఎంతో మంది మహిళలు సమర్ధ వంతంగా సాగుతున్నారని చెప్పారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు నూర్జహాన్ వివిధ రంగాలలో రాణిస్తున్న 18 మంది మహిళలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలు చేపట్టిన ఏపీ ప్రభుత్వం

**- ఎంపీడీఓ లను డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా నియమించే విధానం రద్దు...**




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీఓ)ను నేరుగా నియమించే విధానం రద్దుకానుంది. అంతకంటే కిందిస్థాయి (ఫీడర్ క్యాడర్) ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి, ఎంపీడీఓ ల ఖాళీలను ఏపీ ప్రభుత్వం భర్తీ చేయనున్నారు. మండలాల్లో ప్రస్తుత ఈవో పీఆర్డీలను ఇకపై డిప్యూటీ ఎంపీడీఓలుగా పరిగణిస్తారు. ఇందుకు సంబంధించిన సర్వీస్ నిబంధనలను సవరిస్తూ చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం శుక్రవారం ఆమోదం తెలిపింది. ఎంపీడీఓ, డివిజనల్ పంచాయతీ అధికారులను (డీఎల్పీఓ) ఒకే క్యాడర్ ను నిర్ధారించారు. జడ్పీ సీఈవోలుగా ఐఏఎస్ లజడ్పీ సీఈఓ పోస్టుల్లో 50% వరకు ఐఏఎస్ అధికారులతో నింపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వారు అందుబాటులో లేనప్పుడు డివిజనల్ డెవలప్ మెంట్ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ డిప్యూటీ సీఈఓ లను నియమిస్తారు. మొత్తం పోస్టుల్లో మూడోవంతు వీరికి కేటాయించనున్నారు. వీరు కూడా తగినంతమంది లేనప్పుడు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను డిప్యుటేషన్ పై తీసుకునే వెసులుబాటు కల్పించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారుల క్యాడర్ ను అడిషనల్ డైరెక్టర్ స్థాయి నుంచి డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ స్థాయికి పెంచారు.

# హసన్ బాదలో మహిళా దినోత్సవ వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మార్చి 8..నిజం చెపుతాం న్యూస్.. మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.హసన్ బాద గ్రామ సచివాలయం,అంగన్వాడీ, ఆరోగ్య, డ్వాక్రా సిబ్బంది, మహిళా పోలీస్ లను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు గొల్ల పళ్ళ పద్మరాజు, కొండాయ పాలెపు వీరబాబు తదితరులు వారిని ఘనంగా సత్కరించారు.గత ఐదు సంవత్సరములుగా హసన్ బాద గ్రామానికి విశేష సేవలందిస్తూ ఈ సత్కారాన్ని స్వీకరించిన సోషల్ వెల్ఫేర్ అసిస్టంట్ వెంకట లక్ష్మి,ఎఎన్ఎం వెంకట రమణ,వ్యవసాయ సహకారిని ధరణి,మహిళా పోలీస్ లలిత,అంగన్వాడీ టీచర్స్ పద్మ,లక్ష్మి లను, డ్వాక్రా యానిమేటర్ మణి తదితరులను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అభినందించారు.ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 1908 న్యూయార్క్ లో



15000 మంది మహిళలు వారి హక్కుల కోసం కార్మిక ఉద్యమ ర్యాలీ నిర్వహించగా అప్పటి అమెరికన్ సోషలిస్టు పార్టీ వారికి పురుషులతో సమాన వేతనం,ఓటు హక్కును కల్పించి జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది.అమెరికా కోపెన్ హెగ్ నగరంలో"ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్" సదస్సులో క్లారా కాటకిన్ అనే మహిళ పరిపాదనతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని,దీన్ని ఐక్యరాజ్యసమితి 1975 నుండి 40 సంవత్సరములుగా అధికారికంగా ఈ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని సర్పంచ్ తెలియజేసారు.సృష్టికి మూలమైన స్త్రీ పూజ్యనీయురాలని,ఎక్కడ స్త్రీ గౌరవించపడుతుందో అక్కడ దేవతలు ఉంటారని, స్త్రీ కన్నీటికి ఏ మగాడు కారకుడు కాకూడదని,స్త్రీ ఆడదిగా పిలవబడుతూ పుట్టినిల్లు,మెట్టినిళ్ళు రెండు వంశాలను తరింప జేస్తుందని కావున ప్రతీ ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్త్రీల గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికీ సౌభాగ్య వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో సత్తిబాబు,సచివాలయం, రెవిన్యూ సిబ్బంది,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్బంగా మోడరన్ ప్రైమరీ నందు డెంటల్ క్యాంప్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మార్చి 8..నిజం చెపుతాం న్యూస్.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణం ఏబీసీ ప్రైమరీ మోడరన్ స్కూల్ నందు, ప్రముఖ డెంటిస్ట్, డాక్టర్ సి. హెచ్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో లేడీ ఫ్యాకల్టీ తో నిర్వహించబడుతున్న మోడరన్ ఏబిసి ప్రైమరీ స్కూల్ 27మంది స్టాఫ్ కి డాక్టర్ భాగ్యలక్ష్మి దంత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.... మహిళా సాధికారతకు నిర్వచనంగా పూర్తిస్థాయిలో మహిళా ఉపాధ్యాయునిలతో ఎబిసి మోడరన్



ప్రైమరీ స్కూల్ నిర్వహిస్తున్న అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాల్యంలో తాను కూడా మోడరన్ విద్యార్థినేనని గుర్తు చేసుకున్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... నేడు పట్టణంలో గొప్ప గుర్తింపు కలిగిన డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ భాగ్యలక్ష్మి మహిళలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. బాల్యం నుంచి భాగ్యలక్ష్మి చురుకైన విద్యార్థిగా ఉండేదని, చదువుపై పూర్తి శ్రద్ధ కలిగి, నేడు డాక్టర్ గా పలువురికి సేవలందించడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చే విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడే పేదలను ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

**- 46 పేద కుటుంబాలకు రూ.40లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన పుల్లారావు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 08అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య చికిత్స కోసం తగిన సహాయం అందించాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్న పేదలకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 46 మందికి రూ.40,06,027ల చెక్కుల్ని స్వయంగా అందించిన మాజీమంత్రి, వారి ఆర్థిక మరియు కుటుంబపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేదలను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా వివిధ రకాల అనారోగ్య



సమస్యలో బాదపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని పుల్లారావు తెలిపారు. ఇప్పటికే రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్యబీమా అందించేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో



పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మాద్దుమాల రవి, కుర్రా రత్తయ్య, గంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# మహిళా దినోత్సవం సందర్బంగా మోడరన్ ప్రైమరీ నందు డెంటల్ క్యాంప్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మార్చి 8..నిజం చెపుతాం న్యూస్..అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రామచంద్రపురం పట్టణం ఏబీసీ ప్రైమరీ మోడరన్ స్కూల్ నందు, ప్రముఖ డెంటిస్ట్, డాక్టర్ సి. హెచ్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో లేడీ ఫ్యాకల్టీ తో నిర్వహించబడుతున్న మోడరన్ ఏబిసి ప్రైమరీ స్కూల్ 27మంది స్టాఫ్ కి డాక్టర్ భాగ్యలక్ష్మి దంత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.... మహిళా సాధికారతకు నిర్వచనంగా పూర్తిస్థాయిలో మహిళా ఉపాధ్యాయునిలతో ఎబిసి మోడరన్ ప్రైమరీ స్కూల్ నిర్వహిస్తున్న అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి అభినందనీయులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాల్యంలో తాను కూడా మోడరన్ విద్యార్థినేనని గుర్తు చేసుకున్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... నేడు పట్టణంలో గొప్ప గుర్తింపు కలిగిన డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ భాగ్యలక్ష్మి మహిళలందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. బాల్యం నుంచి భాగ్యలక్ష్మి చురుకైన విద్యార్థిగా ఉండేదని, చదువుపై పూర్తి శ్రద్ధ కలిగి, నేడు డాక్టర్ గా పలువురికి సేవలందించడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చే విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు




# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

తూర్పుగోదావరి జిల్లా మార్చి 8 నిజం చెప్తా న్యూస్ అనపర్తి: గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని బిజెపి అనపర్తి మండల అధ్యక్షులు కర్రీ బుల్లి రెడ్డి అన్నారు.పోషణ వాటిక లో భాగంగా రంగపేట ప్రాజెక్ట పరిధిలోనిరామవరం సెక్టారు నందుగలలోని కోడ్ నెం 146 సెంటరు నందు అనపర్తి మండలంపేరా రామ చంద్రపురం గ్రామంలో బుల్లిరెడ్డి ఆధ్వర్యంలో పౌష్టికాహారం, ఆకుకూరలు అందించారు. ఈ సందర్భంగా బుల్లి రెడ్డి మాట్లాడుతూపోషకాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. బాలికలు ఎక్కువగా రక్తహీనతకు గురవుతున్నారని, రోజూ తీసుకునే ఆహారంతో పాటు పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరు, పప్పు ధాన్యాలను తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పెంచాలని కోరారు. తదుపరి ఆరోగ్య సిబ్బంది బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత కలిగిన బాలికలకు తగు సలహాలు, సూచనలు, వ్యక్తిగత పరిశుభ్రతను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలోఏఎన్ఎం శ్రీదేవి అంగన్వాడీ టీచర్ సుజాత, హెల్పర్ వినీలా పాల్గొన్నారు.



# ఎస్ టి యు విద్య భవన్ నందు తొలి సమావేశం జరిగింది

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( దామరాజు ) మార్చ్ 8 :–కాకినాడ జిల్లా తొలిసమావేశం స్థానిక ఎస్ టి యు విద్యా భవన్ నందు శ్రీమతి. డి. కిరణ్మయి అధ్యక్షతన జరిగింది. పి. సుబ్బరాజు సభకు స్వాగతం పలికారు. జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి శ్రీ ఎం.వి.ఆర్ కృష్ణాజి జన విజ్ఞాన వేదిక లక్ష్యాలు, ఉద్దేశ్యాలు వివరించారు. జే ఎన్ టీ యు ప్రొఫెసర్ డా. ఆలపాటి శ్రీనివాస్, ప్రొఫెసర్ డా.డి.అబ్బయ్య జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని తెలిపారు. శ్రీ మోర్త శ్రీనివాస్, శ్రీ కొమ్మన తాతారావు, శ్రీ పి.వి సత్యమూర్తి మాట్లాడారు. జానీ ఉత్తేజ గీతాలాపన చేసారు.తొలి సమావేశ అజెండా ప్రకారం కాకినాడ జిల్లా స్థాయి పూర్తి కార్యవర్గం నియామకం జరిగే వరకు దీక్షితుల కిరణ్మయి, కొమ్మన తాతారావు, పి.వి సత్యమూర్తి, పి. రామకృష్ణ, పి. సుబ్బరాజు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. త్వరలోనే సభ్యత్వం చేర్పించి జిల్లా మహాసభ నిర్వహించి పూర్తి స్థాయి కమిటీ ఎన్నుకోవాలని నిర్వహించారు. సమావేశంలో ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శి యు. శ్రీను, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున దారుణం..



అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 8 :-ముమ్మిడివరం మండలం అనాతవరంలో తన పొరుగింటి మహిళను కత్తితో నరికిన వ్యక్తి...గతంనుండి ఇద్దరిమధ్య ఇంటి సరిహద్దు వివాదం నడుస్తుండగా ఈరోజు ఆ వివాదం మరింత రాజుకొంది..ఆగ్రహంతో తన పొరుగింటి వివాహిత చేట్ల మాలతిని కత్తితో నరికిన పంతగంటి జయ రామకృష్ణ.తీవ్రంగా గాయపడిన మాలతిని అమలాపురంలో ఆసుపత్రికి తరలించగా, నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లుగా తెలియవస్తోంది..సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు...

# ఘనంగా మహిళా దినోత్సవం

తూర్పుగోదావరి జిల్లా నిజం చెప్తాం న్యూస్, మార్చ్ 8 అనపర్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు జిబిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీను నాయక్ గారి పర్యవేక్షణలో వ్యాసరచన వక్తృత్వము డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో ఏర్పాటుచేసిన మీటింగుకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ డీఎస్పీ విద్య హాజరు కాగా వీరి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందజేయడం జరిగింది.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు మార్చి08 (నిజం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.. (మహిళా సాధికారత సాధనకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.. గ్రామీణ, పట్టణ మహిళలను, యువతులను, వృద్ధ మహిళలను ఒకే గొడుగు కిందకు చేర్చి, ఆర్థిక స్వాంతంత్ర్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ద్వారా వారిని శక్తివంతం చేయాలనే సంకల్పంతో కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరిని కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ మహిళా శక్తి మిషన్ - 2025 కు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని, ఇందిరా మహిళా శక్తి బస్సు పథకంలో భాగంగా.. మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 600 బస్సులను కొనిపించి, వాటిని అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో నడిపిస్తూ.. మహిళా సంఘాలకు అద్దె చెల్లిస్తూ.. బస్సుల కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు సమకూర్చనుందన్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 10 లక్షల ప్రమాద బీమా వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలతో మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారురాష్ట్ర మహిళా మణు లతోపాటు మునుగోడు నియోజకవర్గ ఆడపడుచులందరికి ప్రత్యేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...

# దర్గా ఉర్సు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన శాసన సభ్యులు



డిండి మార్చి8 (నిజం చెపుతాం) డిండి మండల కేంద్రంలో శ్రీ హజరత్ కాజా సయ్యద్ యూసుపోద్దిన్ దర్గా మార్చి 20వ తేదీ నుండి రెండు రోజుల పాటు జరిగే 76వ ఉర్స్ ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను నేడు దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో శ్రీ హజరత్ కాజా సయ్యద్ యూసుపోద్దిన్ దర్గా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యూత్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి కుమార్, మాజీ సర్పంచ్ మల్లా రెడ్డి, యువ నాయకులు రమేష్ నాయక్,దర్గా కమిటీ సభ్యులు నారయ్య, నడిపి చంద్రయ్య, చాంద్ పాషా, చిన్న చంద్రయ్య కర్ణాకర్ రెడ్డి, బాబా షర్ఫోద్దిన్, వెంకటయ్య, యాదగిరి, ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కృషి చేసింది టిడిపియే..

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి**
**- దళిత మహిళను స్పీకర్ ను చేసింది చంద్రబాబే..**
**- శక్తి "తో మహిళలపై అఘాయిత్యాలకు చెక్....**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 8 :-మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని, వారు కోరుకున్న రంగంలో అగ్రగామిగా నిలవాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆకాంక్షించారు. వలసపాకల లోని తమ నివాసం వద్ద నియోజక వర్గ మహిళా నాయకులు,కార్యకర్తలు మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంత లక్ష్మి కి పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన మహిళలకు జాకెట్ ముక్కలు, పూలు,స్వీట్లు అందించి ఆశీస్సులు అందించారు.అనంతరం పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...సమాజంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. తన భర్త కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి తాను 1994లో జడ్పీటీసీ గా గెలుపొందడం జరిగిందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో 1999లో ఎంఎల్ఏ గా పోటీచేయడం జరిగిందన్నారు. తదుపరి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కూడా అవకాశం కల్పించి ప్రజలకు మరింత సేవ చేసుకునే అదృష్టాన్ని చంద్రబాబు కల్పించారన్నారు.భారతదేశ చరిత్రలో తొలిసారి మహిళా సంక్షేమానికి పునాది వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్న ఎన్టీఆర్ నుండి చంద్రబాబు , నారా లోకేష్ వరకు ప్రతీ ఒక్కరూ మహిళలకు అండగా నిలుస్తూ వాళ్ళ వాళ్ళ కాళ్ళ మీద నిలబడేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను అభివృద్ధి చేశారన్నారు.దళిత మహిళ ప్రతిభా భారతికి ఏపీ చరిత్రలో మొదటిసారిగా శాసన సభ స్పీకర్ పదవిని ఇచ్చిన ఘనత చంద్రబాబు దేనన్నారు.నందమూరి తారకరామరావు స్థానిక సంస్థల్లో మహిళలకు 9శాతం రిజర్వేషన్లు పెడితే దాన్ని చంద్రబాబు 33 శాతానికి పెంచారన్నారు.చంద్రబాబు మహిళలకు విద్య , ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ తీసుకొచ్చారని..ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తుండగా, ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారన్నారు.ఆవిర్భావం నాటి నుంచి తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని..మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకుకూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్ తో మహిళా



కష్టాలు,భయాలు తొలగిపోతాయన్నారు.కుటుంబ సభ్యులపై ఆధారపడే స్థితి నుండి మహిళలను ఆర్థికంగా, స్వతంత్రంగా నిలబెట్టేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అని,వర్క్ ఫ్రమ్ హోమ్ పాలసీకి శ్రీకారం చుడుతూ ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి,కూటమి ప్రభుత్వానికి మహిళా దినోత్సవం సందర్భంగా మా మహిళల తరఫునుంచి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం..

**- శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ..**
**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) మార్చ్ 8 :-బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలుస్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కలెక్టర్ షణ్మోహన్ అన్నారుశనివారం కాకినాడ రూరల్ కాపుల వినాయక కళ్యాణ మండపంలో జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలకు టైలరింగ్ పై మూడు నెలలు ఉచిత శిక్షణ కల్పించిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 3,789 మందికి ఈ కార్యక్రమం ద్వారా రూ.9.47 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలు సద్వినియోగం చేసుకొని నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా



మహిళలు తమ ఖాళి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు స్వయం ఉపాధి పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కాకినాడ రూరల్ అసెంబ్లి నియోజక వర్గములో 481 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమం..-ఎమ్మెల్యే పంతం నానాజీ.కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి 481 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారన్నారు. గత ఐదేళ్లలో మహిళలకు ఎటువంటి కుట్టుమిషన్లు పంపిణీ జరగలేదని, నేడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



కనబరచి ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్రంలో మహిళలు, రైతులు ఎక్కడ ఇబ్బంది పడిన వెంటనే గౌరవ ఉప ముఖ్యమంత్రి స్పందించి ఆదుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళ సద్విని చేసుకొవాలన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే కుట్టు మిషన్లు ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకుంటూ తమ కుటుంబాలను పోషించుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కార్యక్రమంలో బిసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

తూర్పుగోదావరి జిల్లా( అనపర్తి )మార్చి 8 నిజం చెప్తాం న్యూస్ అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు. ఈ వేడుకలు వైయస్ఆర్సీపీ అనపర్తి నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి గారు అధ్యక్షతన వహించారు.తొలుత, మహిళా సాధికారతను ఆకాంక్షించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి సత్తి ఆదిలక్ష్మి గారు తదితర మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు.ఈ సందర్భంగా, ప్రధానోపాధ్యాయురాలుగా పదవీ విరమణ చేసిన గొలుగూరి విజయలక్ష్మి, రాపాక లిల్లి మార్గరేట్, పలివెల విజయకుమారి, బిక్కవోలు మండల ప్రజా ఇంచార్జ్ అధ్యక్షురాలు వి. వెంకటలక్ష్మి సహా వివిధ రంగాలకు చెందిన




150 మంది మహిళలను సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి గారు, మహిళా విభాగం అధ్యక్షురాలు విజయకుమారి కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి గారు, ఆదిలక్ష్మి దంపతులు మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, రిజర్వేషన్లతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% రిజర్వేషన్లు మహిళలకు కేటాయించడం ద్వారా వారి అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు కృషి చేశారని ప్రశంసించారు. రాష్ట్రంలో మహిళలకు మరిన్ని మంచి రోజులు రావాలంటే మళ్లీ వైయస్ జగన్ గారి నాయకత్వం అవసరమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో సర్పంచులు వారా కుమారి, కుడిపూడి మాధవి లత, డోకబుర్ర మీనాక్షి, గుత్తుల పుష్ప, వేణు, ఎంపీటీసీలు మచ్చ పాప, కర్రి గీతా సావిత్రి గుత్తుల పాప, గుత్తుల మహాలక్ష్మి, తుమ్మ రాజేశ్వరి,పడాల చంద్రకళ ,తేతలి కళావతి ,బొడ్డు సునీత తదితరులు మహిళా ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్సీపీ మహిళా విభాగం నాయకురాలు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక ...

**- మహిళల పురోగమనంతోనే దేశాభివృద్ధి సంపూర్ణం**
**- మహిళల అపూర్వ విజయాలు నారీశక్తికి నిదర్శనం**

నకిరేకల్ మార్చి 8 ( నిజం చెప్తాం )అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, శకుంతల పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు.విభిన్న రంగా ల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా



తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు.. జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివా హం గొప్ప పథకాలను . మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య గారు, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లు మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఆలేరు మార్చి 7 (నిజం చెపుతాం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్పిఆర్పి కళాశాల ప్రిన్సిపల్ వెంకటమ్మ సభ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ ఎక్కడైతె స్త్రీలు పూజింప బడుతారో అక్కడ సమాజం గొప్పగా అభివృద్ధి చెందుతుందనీ, మహిళలను గౌరవించడం అంటే మన తల్లులను మనం సన్మానించుకోవడమన్నారు. ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట




వేస్తుందన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేయడం కొసం ఎన్నో కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం చేస్తుందన్నారు. అనంతరం మహిళలను సన్మానించి కేక్ కట్ చేసి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పుల నాగయ్య మాట్లాడుతూ క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వహణను గూర్చి విపులంగా తెలిపారు. ఉపాధ్యాయునిల మరియు విద్యార్థుల చైతన్య గీతాలు, నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి, తెలంగాణ భాష అభివృద్ధి బాధ్యులు చింతకింది కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగల రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాజ్, విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, సభ్యులు యాట సందీప్, కళాశాల ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



రాజపేట, మార్చి 8(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మహిళను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, చేనేత శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ.. మహిళలు లేనిదే మనగడ లేదని, మహిళలే సృష్టికి మూలమని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్న రాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, గోపగాని బాలమణి, బూర్గు భాగ్యమ్మ, ఆడెపు రమాదేవి, మడవతు రాణి, చేల్మడి రేవతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, నాయకులు ఎర్రగుకుల జశ్వంత్, బెడిదే వీరేశం, అంకతి సుదర్శన్, బూర్గు నర్సిరెడ్డి, లక్ష్మణ్, కమలాకర్, మొగిలి నాగరాజు, రాజు, పెద్దలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చొల్లెడు లో మహిళా దినోత్సవం కానుకగా అడగగానే ఎమ్మెల్యే బోరు వేయించారు



మునుగోడు మార్చి 8 (నిజం న్యూస్): మునుగోడు మండలం చోల్లేడు గ్రామం లో నీటి ఎద్దాడి కి గ్రామప్రజలు మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని అడగా... ఎమ్మెల్యే మహిళా దినోత్సవం కానుకగా గ్రామ మహిళలకు గ్రామా ప్రజలకు బోర్ వేయించారు ఇట్టి కారిక్రమం లో.... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, చోల్లేడు గ్రామశాఖ బూడిగాపాక రవి, మాజీ సర్పంచ్ లు... ముప్పా రవీందర్ రెడ్డి, జనిగల మహేశ్వరి సైదులు, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, గ్రామా నాయకులు కదిరే లింగస్వామి, జనిగాల ముత్యాలు, కట్కూరి మహేష్, బుడిగపాక నాగరాజు, బేరి కృష్ణయ్య, వంగూరి శంకరయ్య, వంగూరి రామచంద్రం, కొంకా రాజు, బూడిగాపాక కాషాయ్య, మద్ది యాదయ్య, మద్ది రవి, ఉడుగుండ్ల శంకర్, కొక సాయి, బొడ్డు శంకరయ్య, బైరిగొండ సైదులు, యాంపల్ల స్వామి, చిలువేరు రాజు, మహిళలు వనం పల్లవి, ముప్ప అనిత, కట్కూరి కవిత, కట్కూరి పూజ, కట్కూరి ఇందు, శివరాత్రి పావని, తదితరులు పాల్గొన్నారు...

## ఆలేరు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఆలేరు మార్చి 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య భవనంలో శనివారం నాడు తెలంగాణ మహిళా సమాఖ్య మండల కమిటీ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు మార్టూరు జానమ్మ మరియు జంగ సరళ లు హాజరై మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వరకట్న వేధింపులు, మానభంగాలు ఇలా అనేక రకాలుగా మహిళలను ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి ఏర్పడుతుందనీ, మహిళలకు నూతన చట్టాలు, రిజర్వేషన్లు కల్పించాలని, మహిళలపై తక్కువ చూపు ఉండొద్దని మహిళలకు ప్రభుత్వం పెద్ద పీట వేయాలని డిమాండ్ చేశారు. అలాగే డాక్టర్.వనిజ మరియు డాక్టర్.మమత లు హాజరై ప్రసంగిస్తూ విద్యా వైద్య రంగాల్లో మహిళలు ముందుకు పోవాలని, ప్రపంచంలో మగవాళ్ళకు దీటుగా మహిళలు ఎదగాలని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, ప్రజానాట్యమండలి బాధ్యుడు పోతు ప్రవీణ్, చింతల నీలమ్మ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, ఆలేటి పూలమ్మ, మంజుల, సంధ్య, భవాని, బుచ్చిగారి యాదమ్మ, మౌనిక, రేణుక, నాగమణి సంధ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిండి బస్టాండ్‌ను పట్టించుకోని ఆర్‌టీసి అధికారులు




డిండి మార్చి 8 ( నిజం చెపుతాం న్యూస్ ) దిండి బస్టాండ్ ఆవరణలో గుంతల మయంగా రోడ్డు , అపరిశుభ్రంగా పరిసరాలు, డ్రైనేజీ లీకై మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు. డిండి బస్టాండ్ ఆవరణలో సమస్యలు కోకోలలుగా ఉన్నాయి. డ్రైనేజీ లీకై మురుగునీరు ప్రవహిస్తున్న పట్టించుకోని సిబ్బంది. నీటి గుంతలలో పందులు స్వైర విహారం చేస్తున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు మరియు యంత్రాంగం. బస్టాండ్ ఆవరణలోని గుంతలను చదును చేసి, డ్రైనేజీ బాగు చేయాలని, పందులు బస్టాండ్ ఆవరణలోకి రాకుండా చూడాలని సంబంధిత అధికారులను డిండి ప్రజలు, కోరుతున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఆలేరు మార్చి 8 (నిజం చెపుతాం) సినో షిప్స్ సంస్థ యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ వారు మహిళలకు నిర్వహిస్తున్న చేనేత శిక్షణ కార్యాలయంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం సతీమణి చింతకింది సువర్ణ ఆధ్వర్యంలో మహిళలు అందరూ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసు యంత్రం సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మగవారు రంగులు అద్దడమే కాకుండా, స్త్రీలు సైతం రంగులు అద్దుతామని నిరూపించడం కోసమే చేనేత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందుతున్న మహిళలందరికీ ఆయన మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




ఆలేరు మార్చి 8 (నిజం చెపుతాం) జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు జనని సంస్థ వారు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేసి, మెమోంటోలు అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ దూసరి మంజుల, ఏకాశీల హై స్కూల్ ప్రిన్సిపల్ వి.ఇందిరా, ఎవరెస్ట్ హై స్కూల్ ప్రిన్సిపల్ అనిత లను శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి టెస్టులునిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటి తత్వం పెరిగి చదువుపై ఆసక్తి పెరుగుతుందన్నరు. ఎక్కువగా క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారు. వాటితో పాటు ఇలాంటి టాలెంట్ టెస్టులు కూడా ఎక్కువగా నిర్వహిస్తే పిల్లలకి కూడా కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇంకా జనని సంస్థ వారు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎక్కువగా నిర్వహించాలన్నారు. మీ సంస్థకు ప్రభుత్వం నుండి మా బీర్ల ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. బహుమతి బహుకరణ కార్యక్రమంలో జెఎస్ఎస్ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్, అధ్యక్షులు పేరపు ఆనంద్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కుంతావత్ కమలాకర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జనగామ ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్ మరియు సంస్థ సభ్యులు ఆలేటి శ్రీకాంత్, మద్దురి శ్రీకాంత్, జూకంటి క్రిష్ణ, పల్ల హరీష్, జూకంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామనులందరి కి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, మార్చ్08, (నిజం చెపుతాం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి మహిళల అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమదైన ముద్ర వేస్తున్నారని వారి సాధికారతకు మన వంతు తోడ్పాటు అందించాలనిఅన్నారు. రాజకీయాలు, విజ్ఞానం, కళలు, క్రీడలు, వ్యాపారం ఇలా అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. అయినప్పటికీ నేటికీ మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని లింగ వివక్ష, అసమానత్వం, హింస వంటి సమస్యలు మహిళల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయి అని అన్నారు. విద్య ద్వారానే మహిళలు తమ హక్కులను తెలుసుకుంటారని, తమకాళ్లపైతామునిలబడగలుగుతారని, మహిళలుశక్తిమంతులైతే, దేశంశక్తివంతమవుతుందన్నారు. మహిళలందరూ తమ లక్ష్యాలను సాధించాలని, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్



తుర్కపల్లి, మార్చ్ 8(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి దామ ఆశ్రమ శ్రీ రామానంద స్వామీజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములకలపల్లి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, రాజపేట మండలంలోని మాంటిసోరి స్కూల్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, చీకటిమామిడి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, కీసర గ్రామంలోని అరుంధతి విద్యాలయ హై స్కూల్ తో కలిపి 5 పాఠశాలల్లో వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు షీల్డ్ తో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప ,సింగం వెంకటేశం, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, అప్పల గోపాల శర్మ, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్స్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, సిద్దులు, బిబిన్, నాగేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, మార్చ్ 8(నిజం చెపుతాం) : మండలం లోని ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య, డైరెక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, శైలజ, లావణ్య, శిరీష, రాజేశ్వరి, జకియా, కల్పన, ఉమారాణి, రాజశ్రీ ,రంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం చేసిన రహీమ్ షరీఫ్



సంస్థాన్ నారాయణపురం, మార్చి08, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోనీ మహిళా సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘన సన్మానం చేసి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ మహిళలు అందరు సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

# శోభాయమానంగా స్వర్ణగిరీశున్ని వసంతోత్సవ సేవ..

### - అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08(నిజం చెపుతాం)యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు స్వామి వారి నిత్యకాంకర్యాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు.నేడు శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. నేటి ఉదయం 10:30 నిమిషాలకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు



దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు ఐదు వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 నిమిషాలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ



పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# రాష్ట్రపతి భవన్లో పట్టపాక పద్మశాలి లకు అరుదైన గౌరవం



సంస్థాన్ నారాయణపురం,మార్చి08,(నిజం చెపుతాం):ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లోని వివోద్తా అమృత మహోత్సవంలో పాల్గొనేందుకు ఆర్.బి పోచంపల్లి హ్యాండ్లూమ్ హాండీక్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ఆర్బి బాలసుబ్రమణ్యం కు చేనేత వస్త్రములు అమ్మకంనకు స్టాల్స్ ను ఏర్పాటు చేయుటకు అవకాశం కల్పించారు.రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము ని,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ బట్టి విక్రమార్క ని కలవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.రాష్ట్రపతి భవన్‌లో గొప్ప అనుభవం కలిగిందని,శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్,యువరాజ్ సాంబాజీ మహారాజ్ ఛత్రపతి కత్తులు చూసి హార్ట్ టచింగ్ గా ఉందని ఈ యొక్క అవకాశం కల్పించినందుకు ఆర్.బి బాలసుబ్రహ్మణ్యం రాష్ట్రపతి కి ధన్యవాదాలు తెలియజేశారు.చేనేత కార్మికులకు మద్దతు ఇస్తున్నందుకు వీవర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ కి భారత ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# టిజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం

- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీజేయు మహిళ విభాగం అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని నవీన్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.



# ప్రతిజ్ఞ దివాస్ ను జయప్రదం చేయండి



వలిగొండ మార్చి 8 (నిజం చెబుతాం)హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారులంతా హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 మార్చి 10న మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టమైన మిలియన్ మార్చ్ ను విజయవంతం చేసి తెలంగాణ సాధన ఉద్యమాన్ని అనేక మెల్లెక్కించిన గొప్ప ఉద్యమమని వారు అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ పోరాట కృషి ఫలితంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, మరియు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించారన్నారు. కావున ఉద్యమకారులకు ఇచ్చిన హామీ రేవంత్ రెడ్డి అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సిబ్బందికి ప్రత్యేక స్థానం

**- మహిళా సాధికారికతోనే సమాజ అబివృధి: జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్ .**

**- పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం .**

**- జిల్లా పోలీస్ కార్యాలయం పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది తో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8,( నిజం న్యూస్)మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ , అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ..మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస వైవాహి వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను



గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహిళా సిబ్బంది కీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి ఘన సన్మానం చేసిన స్టేషన్ హౌజ్ ఆఫీసర్



డిండి,మార్చి08, (నిజం చెపుతాం):డిండి మండలం కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉద్యోగస్తులకు రక్షక బట నిలయంలో శాలువాలు కప్పి ఘన సన్మానం చెయ్యడము జరిగింది.అనంతరం స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రాజు మాట్లాడుతూ మహిళలు అందరు సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 8: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు గౌరవ మాతృ మూర్తులతో కలిసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. వివిధ రంగాలలో కృషి చేసిన మహిళలందరినీ స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినిలు మహిళల గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా నృత్య ప్రదర్శన చేసి అలరించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ మాతృమూర్తులందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలందరూ అన్ని రంగాల్లో ముందుండాలని వారందరికీ సమాన అవకాశాలు అందాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పాఠశాలలో మహిళలందరికీ భూపాలపల్లి సింగరేణి పిరమిడ్ ధ్యాన కేంద్ర బాధ్యులు జి.రామకృష్ణ గారి ఆధ్వర్యంలో మహిళలందరికీ ధ్యానం నిర్వహించారు. ఈ ధ్యానం చేయడం వలన మహిళలందరూ శారీరక మానసిక ఒత్తిడికి దూరమవుతారని, ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా శరీరం ఆరోగ్యకరంగా ఉంటుందని ఈ సందర్భంగా రామకృష్ణ గారు తెలియజేశారు. ఇది నిర్వహించడానికి ప్రత్యేక కారణం మహిళలందరూ తమ తమ పనులలో ఒత్తిడికి లోనై అచేతనంగా ఉంటారని దీని ద్వారా ఎంతో ఉత్సాహంతో శారీరక దృఢత్వం పొందుతారని ఈ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలందరికీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ గారు తెలియజేశారు. తదనంతరం మాతృమూర్తులందరికీఆటలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. మహిళలందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆటపాటలతో సంతోషంగా తమ పిల్లల



సమక్షంలో గడిపామని పాఠశాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం



వేలేరు మార్చి 8(నిజం న్యూస్) వేలేరు మండలం హన్మకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన కొయ్యడ చంద్ర మొగిలి మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి కుల సంఘ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది."చంద్ర మొగిలి" కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, మాజీ వార్డు నెంబర్ బైరి అనిల్,జోగు మల్లయ్య, రవీందర్, యువనాయకులు కుర్సపెల్లి అజయ్, కూరపాటి శ్రీకాంత్,మోతె శివప్రసాద్, సాయి,గణేష్, ఆసిఫ్, సంపత్ మరియు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 8: భూపాలపల్లి కేంద్రం లో అంగన్వాడీ సెంటర్ నందు మహిళా దినోత్సవాన్ని మహిళలు అట్టహాసంగా జరుపుకున్నారు. అలాగే వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. మహిళలపై జరుగుతున్న అన్ని రకాల వివక్షలను వదిలి, వారికి మగవారితో సమానంగా అవకాశాలు కల్పించాలని ఈ మహిళా దినోత్సవం సందర్భంగా కోరారు. ఒకప్పుడు మహిళలు ఇంట్లోంచి బయటికి వచ్చే పరిస్థితి ఉండేది కాదు. కానీ ఇప్పుడు మహిళలకు విద్య అందింది. ఓటు హక్కు వచ్చింది. ఉద్యోగాలు చేసే అవకాశాలు ఏర్పడ్డాయి. అంతరిక్షాన్ని తాకుతున్న స్త్రీలు కూడా ఉన్నారు. ఇప్పుడు వారు మగవారితో సమానంగా ఎదుగుతున్న మహా వృక్షాలు ఈ మా మహిళలు అని అన్నారు. ఈ ప్రపంచంలో విజయాలు సాధిస్తున్న ప్రతి మహిళకు శుభాభినందనలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసంత, బడుగు శివ, మాధవి, ఉష మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

**- పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 8(నిజం న్యూస్ )అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మేడపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది. మహిళలు అందరు ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకొని మహిళా సాధికారత సాధించాలని కోరడం జరిగింది. ఆర్థిక రంగంలో, సామజిక రంగంలో, రాజకీయ రంగంలో, విద్య రంగంలో, ఉపాధి రంగంలో అభివృద్ధి సాధించినప్పుడే మహిళలు సర్వతో ముఖభివృద్ధి సాధించినట్టు కాబట్టి ఆ దిశగా ముందుకు సాగాలని కోరుకుంటూ మేడపల్లి గ్రామపంచాయతీ తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమం లో మేడపల్లి పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, మహిళా సంగం వి వో అరుణ, అంగన్వాడీ టీచర్స్ వాణి శ్రీ , పద్మ , సరోజన , ఫీల్డ్ అసిస్టెంట్ రజిని తో పాటు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 8(నిజం న్యూస్ )అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం ల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల కే ఎస్ ఆర్ కాన్సెప్ట్ స్కూల్ లో మున్సిపాలిటీ మహిళా పారిశుధ్య కార్మికులు, ప్రభుత్వ ఆస్పత్రి మహిళా స్వీపర్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఈ సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకు వెళ్లాలని మహిళలకు సూచించినారు. గ్రామాల నుండి పట్టణాల వరకు మహిళా పారిశుద్ధ కార్మికులు చీపురు పట్టకపోతే పరిసర ప్రాంతాలు అద్వాన పరిస్థితిలో ఉంటాయని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా స్లీపర్స్ లేకుంటే ఆసుపత్రి పరిసర ప్రాంతాలతో పాటు రోగుల పరిస్థితి అద్వాన్నకరంగా ఉంటుందని అటువంటి పరిసరాలను శుభ్రపరచడానికి వారు చేసే సేవ ఎంతో అమూల్యమైనదని కొనియాడారు. సమాజ శుభ్రత కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులను సన్మానించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో)సంస్థ వారికి సహకరించిన కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి – స్వాతి అదే విధంగా బీసీ సంఘం నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లకు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంజీఎం హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి8: గణపురం(మం),చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల మాతృమూర్తులు మరియు పాఠశాల ఉపాధ్యాయినిలకు మేనేజ్మెంట్ వివిధ రకాల పాటలు, ఆటలు ,డ్యాన్స్ సంబంధిత వివిధ రకాల పోటీలు నిర్వహించడంతో ఉత్సాహంగా పాల్గొని విద్యార్థుల కేరింతలు, చప్పట్ల మధ్య అధ్యంతం ఆహ్లాదకరంగా వేడుకలు కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి, సమాజానికి వారు చేసిన సేవలను గుర్తించడానికి, జరుపుకుంటామని, 2025 మహిళా దినోత్సవ సంవత్సరాన్ని 'యాక్సిలరేట్ యాక్షన్'అనే ప్రచార థీమ్ గా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సందర్భంగా మహిళలంతా సమ్మిళిత సమాజాన్ని సృష్టించి, ఔచిత్యం ,సాధికారతను సాధించి సమాజ శ్రేయస్సును పురోగతి దిశలో సాగే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం వివిధ రకాల పోటీలలో గెలుపొందిన మహిళా మణులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజ్యాలు సొంతగా ఎలెలా మహిళలు ఎదగాలి...

**- సమాజా నిర్మాణంలో మహిళ పాత్ర అపారమైనది. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళ శక్తికి నా హృదయపూర్వక వందనం.**

**- మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.**

**- మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది.**

**- డాక్టర్, వివేక్ కిసాన్ పరివార్ సీఈఓ.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా తొర్రురూరు మున్సిపాలిటీ కేంద్రం లో శ్రీవాణి ఎడ్యుకేషన్సోషల్ సర్వీస్ సొసైటీ నాగమణి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా డాక్టర్ వివేక్ పాల్గొని మాట్లాడుతూ, ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు,కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు.. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో అవలోకనం చేసుకోవాలి అని అన్నారు.. మహిళా తన కళ్ళ మీద తన నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో విమాత్మక శక్తిగా ఎదగాలి అని వారు అన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించినఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల





ఏటూరునాగారం మార్చి8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర మంత్రివర్యుల ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని రోహీర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్ తండ్రి కుర్మ సమ్మయ్య , శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పెద్ద సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించిన మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు మధుబాబు, విజయ్ కుమార్, మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సయ్య, జోడే నర్సయ్య, అల్లంల మహేష్,అల్లంల చిన్న బుచ్చయ్య, యాఖుబ్ పాషా, జాడిసత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళా హక్కుల కోసం పోరాటాల్లోకి రావాలి.

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ .**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8,( నిజం న్యూస్)సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సభ పెరుమాండ్ల జగన్నాథం భవన్లో శనివారం సిపిఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేనిదే జననము లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. శ్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు. శ్రీలేనిదే అసలే సృష్టి లేదు. అలాంటి స్త్రీ నేటికీ సమానత్వాన్ని అందుకోలేక పోతుందిఅని అన్నారు. ఆమె పట్ల ఆదునుక యుగంలోనూ అడుగడుగున అవమానము వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధారపడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాల నుండిమొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీమూడాచారాలను. మూఢనమ్మకాలను. సతిసాగమనం. మనుధర్మ శాస్త్రం. వితంతు విధానం. బాల్య వ్యాహాల లాంటి శిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా దళిత గిరిజన మహిళలపై డాక్టర్లు మేధావులు రచయితలపై అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు చాగంటి భాగ్యమ్మ. కుమ్మరి కుంట్ల నాగన్న. బానోతు వెంకన్న. బేతమల్ల విజయ, పంజాల ఉపేంద్ర, యమ గాని వెంకన్న. సభ అధిక సంఖ్యలో 300 మంది మహిళలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**- యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 08 నిజం న్యూస్ మరిపెడ న్యూస్:–డోర్నకల్ నియోజకవర్గ వ్యాపితంగా వివిధ మండలాల్లో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఇవ్వలేదు గత పాలకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ వివరించారు అనంతరం యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వచ్చిన విద్యార్థుల సమస్యలను యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అందజేయడం జరిగింది ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది ప్రత్యేక ంగా ఎమ్మెల్యే నిధి నుండి వారు నిధులు విడుదల చేశారు మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నా మీద ఉన్న నమ్మకంతో విద్యార్థుల కు కావలసిన మైనర్ రిపైర్స్ పనులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు మా ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు అన్నారు వీరబాబు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ఇది ప్రజలు కోరుకునే పాలన మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రజలతో పాటు విద్యార్థులను పై ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యల పైన వారు చేస్తున్న కృషికి యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అభినందిస్తుందని వీరబాబు అన్నారు ఎప్పటికీ ఇలాగే విద్యార్థుల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేయాలని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నామని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ టౌన్ నాయకులు సోహెల్ ప్రణయ్ శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు

# ఆలయ రాజగోపురం ప్రాణ ప్రతిష్టకు విరాళం




చందుర్తి మార్చి 8(నిజం న్యూస్ ): చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన యువకులు ఉపాధి నిమిత్తం దుబాయి వెళ్లి "గ్రామ అభివృద్ధి కమిటీ-దుబాయ్ గ్రూపు"గా ఏర్పడి గ్రామంలో నేడు ప్రారంభం కానున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని రాజగోపుర ప్రతిష్టాపన మహోత్సవానికి వారి వంతుగా 54 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి కిషన్ రావు, ఆలయ ప్రధానార్చకులు కందాలై వెంకటరమణాచార్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూపు ఆర్గనైజర్స్ కొడగంటి గంగాధర్, మాదం బాబు, వివేకానంద సేవ సమితి సభ్యులు లోకోజి సతీష్, పాటి సుధాకర్, పంచర్పుల దివ్యసాగర్, మూడపల్లి ముఖేష్, జాలగంగాధర్, తోట శంకర్, ఏన్నం శ్రీధర్, దురిశెట్టి రాజు మరియు గ్రూప్ సభ్యులు సకినాల గంగాధర్, కోన నరసయ్య, పులి పరుశరాములు, ఆర్సం సతీష్, బండపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథాన్ని వితరణ చేసిన ప్రముఖ ఎన్నారై కుంట మోహన్



చందుర్తి మార్చి 8(నిజం న్యూస్): చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ కుంట మోహన్ వారి తండ్రి కుంట మల్లయ్య జ్ఞాపకార్థం నర్సింగాపూర్ గ్రామానికి సుమారు 3 లక్షల విలువ గల వైకుంఠ రథాన్ని వితరణ చేశారు... ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ.... గ్రామంలో చనిపోయిన వ్యక్తులను దూర పొలాలకు తీసుకెళ్లడానికి ఇబ్బంది అవుతుంది అని ఎన్ఆర్ఐ మోహన్ కి తెలుపగా ఆయన ముందుకు వచ్చి వైకుంఠ రథాన్ని వారి తండ్రి కుంట మల్లయ్య స్మారకర్థం వితరణ చేశారు. మోహన్ గతం లో కూడా కరోనా సమయం లో మండలం లోని పలు గ్రామాలలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఊరిలో ఎం అవసరం ఉన్న ముందుకు వచ్చి సహాయాన్ని అందించడం లో ముందున్నారని ఆయనకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ%శీ% లో కుంట మోహన్ కుటుంబ సభ్యులు, గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రక్తం ఇప్పించిన గాలిపెల్లి కుమార్..

## - రెండు రోజుల నుండి ఎంత వెతికిన దొరకక చివరి ప్రయత్నం గాలిపెల్లి కుమార్ సహాయం.




కరీంనగర్ మర్చి8(నిజం చెపుతాం )మీ రక్తదానం మరొకరికి మీరు చేసే ప్రాణదానం సిద్దుపేట జిల్లా హుస్నాబాద్, వర్వేళ్ల గ్రామానికి చెందిన రచన 27 హుస్నాబాద్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు డీలవరీ సర్జరీ ఉండగా అరుదైన రక్తం నెగటివ్ రక్తం అవసరం కాగా రెండు రోజుల నుండి కరీంనగర్, వరంగల్ బ్లడ్ బ్యాంకు లలో ఎంత వెతికిన దొరకక విఫలం చెంది డాక్టర్ కు తెలుపగ డాక్టర్ గారు తెలిసిన వారి ద్వారా అడగంగా ఒక్కడున్నాడు అతనికి కాల్ చేయు అతడే కరీంనగర్ సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ అని తెలుపగ వాళ్ళ నానా ఏడ్చుకుంటూ కుమార్ ని సంప్రదించగా,మీరు బాధపడకండి నేనున్నా అని ఫోన్ చేయగానే వెంటనే స్పందించే బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తం దానం చేసి తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడారు. పేషంట్ వాళ్ళ నానా మాట్లాడుతు రెండు రోజుల నుండి తిండి లేక వరంగల్, కరీంనగర్ తిరిగాను ఎక్కడ దొరకలేదు దేవుని లా మీ నెంబర్ ఇచ్చారు మీకు చేయగానే బ్లడ్ ఇప్పించారు. మా కుటుంబ%శీ% మీకు రుణపడి ఉంటుంది. ఆ దేవుడు మీ కుటుంబాన్ని సల్లగా చుడాలని కోరుకుంటున్న అని ఏడ్చాడు.రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి

# అన్ని రంగాలలో మహిళలదే ముఖ్యపాత్ర



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 8 శనివారం (నిజం చెబుతాం)పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ. మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేనమ్మా మా జీవిత చక్రంలో తల్లిగా, చెల్లిగా, స్నేహితురాలిగా, భార్యగా, కూతురుగా మారి,జీవితాలను నిలబెట్టిన ప్రతి మహిళకు పాదాభివందనం మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పెద్దలు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన వారిని వెంటనే శిక్షించాలి

## -దళిత, బీసీ సంఘాల నాయకులు

చందుర్తి మార్చి 8(నిజం న్యూస్):శనివారం రోజున చందుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాలు, దళిత సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో, జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో తేదీ 06-03-2025 వరోజు రాత్రి సమయంలో విశ్వమేధావి భారతరాజ్యాంగా నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానపరచిన దుండగులను వెంటనే అరెస్టుచేసి చట్టా రీత్యా చర్యలు తీసుకొని దేశాద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసి పోలీసు స్టేషనులో సబ్ ఇన్స్పెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ ని అవమాన పరిస్తే దేశాన్నే అవమాన పరిచినట్టు కాబట్టి జాతీయ నాయకుల విగ్రహాలను అవమాన పరిస్తే కఠిన చర్యలు తప్పవని హేచ్చరిస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో దుమ్మా అంజయ్య, అంబేద్కర్ సంఘం డివిజన్



అధ్యక్షులు నీరటి. శ్రీనివాస్, మాల మహానాడు జిల్లా కన్వీనర్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు నక్క రాములు, దుమ్మా హన్మంతు, సందరగిరి లక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్ గుడిసె రమేష్,



మాల మహానాడు సంఘ నాయకులు పాటి జ్యోతికుమార్, నీరటి ప్రసాద్, రాగుల సుబ్రహ్మణ్యం, బత్తుల అశోక్, అన్నిగ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

# బిక్క వాగు బ్రిడ్జి పై నిరసన..

ఇల్లంతకుంట మర్చి 8(నిజం చెపుతాం ) అనంతారం గ్రామ యువజన సంఘం సభ్యులు బిక్క వాగు బ్రిడ్జి పై నిరసన వ్యక్తం చేశారు బ్రిడ్జి నిర్మాణం 2016-2017 సంవత్సరం లో ప్రారంభించారు ఇప్పటి వరకు కూడా పూర్తి చెయ్యలేదు అని యువజన సంఘం సభ్యుడు అక్కేం నాగరాజు అన్నారు అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభిచి పనులను అరకొర గా నిర్మాణం చేసింది అని ఆ నిర్మాణం పూర్తి చెయ్యాలి అని అప్పుడున్న ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు హెచ్చరించాము అని అయిన కూడా పనులు పూర్తి చెయ్యలేదు అని నిర్మాణం పూర్తి కాక ఇల్లంతకుంట మండల కేంద్రం నుండి జిల్లాల్ల కి వెళ్లే ప్రధాన రోడ్డు అని నిత్యం వందలాది వాహనాలు ఈ బ్రిడ్జి పై నుండి వెళ్తాయని ఎవరైనా బ్రిడ్జి పై పడి చనిపోయే అవకాశం ఉంది అని ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే స్థానిక ఎమ్మెల్యే కావ్వంపల్లి కి గతం లోనే హెచ్చరిచాము అని అయినా కూడా ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన లేదు ఇప్పటికి అయినా ఎమ్మెల్యే స్పందించకపోతే తీవ్ర ఉద్యమలు చేస్తాము



అని హెచ్చరించారు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హామీ మేరకు నిరసన నీ విరమించాము అని చెప్పారు ఈ కార్యక్రమం లో వెంకటేష్, రాజు, చింటూ, భాస్కర్,అంజి,విన్ను, కిరణ్, హరి,రాకేష్, అభి, చంద్రం, మధు, నాగరాజు, నర్సయ్య, కిట్టయ్య, జయపాల్, గణేష్, రాజ్ కుమార్, బిట్టు, అరవింద్, శివ, అఖిల్, కిరణ్, ఉపేందర్, ఎల్లయ్య, మల్లేశం, రిషి,ప్రవీణ్, అశోక్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు







ఇల్లంతకుంట మర్చి 8(నిజం చెపుతాం ) మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నారని ఎస్సై శ్రీకాంత్ గౌడ్, మండల విద్యాధికారి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. మహిళలు అక్షరాస్యులు అయినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రాధాన్య తీస్తుందన్నారు. మహిళలు వివక్షతకు గురైతే చట్టాలు రక్షణ కల్పిస్తాయన్నారు. సృష్టికి మూలాధారమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడే సకల సంపదలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు, పాల్గొన్న వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



## - మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 08 (నిజం చెపుతాం)తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పథకంతో తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు పురస్కరించుకొని వనపర్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని గతంలో ఎప్పుడు లేని విధంగా మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందులో భాగంగానే మహిళా సంఘాలను బలోపేతం చేయడం తెలంగాణ రాష్ట్రంలో 600 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అంతేకాక తెలంగాణలో 1000 మెగా పట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు కూడా మహిళా సంఘాలకు ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు , అంతేకాక కిషోర్ బాలికలు వృద్ధులతో గ్రూపులు ఏర్పాటు చేసి సంఘటితం సంస్థాగతం, సాధికారత ,లక్ష్యంగా సంఘాలు ఒకే గొడుగు కిందికి ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన అన్నారు, వీటితో పాటు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా మహిళల చేత నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు, మహిళలపై జరుగుతున్న వేధింపులు హత్యలు అత్యాచారాలపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు భరోసా కేంద్రాలు , షీ టీమ్స్, బ్లూ పోర్ట్ పోలీసుల ద్వారా మహిళలపై అగత్యాలు వేధింపులు తక్షణమే స్పందిస్తూ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన సందర్భంగా అన్నారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరికి అయిన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## - అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 08 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణం 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డు కర్రెమ్మ గుడి దగ్గర మహిళా కమిటీ హాల్ లో శనివారం రోజు 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు మహిళా సంఘాల ఆర్పీలు కాకులోరం పద్మ, గంధం లీలా జ్యోతి, గంధం రవి శ్రీ ఈరపోగు అంజి, అందరు కలిసి మహిళలకు శాలువాలు కప్పి కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇంద్రమ్మ ఇల్లు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు కొనుగోలు చేసి మహిళా సంఘాలను కోటీశ్వరుని చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తుంది. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ మహిళలపై ఉన్న ప్రేమతో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ



నాయకులు అధికారంలో ఉండి మహిళలకు ఏమి చేయలేదు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు చేస్తున్న పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ప్రెస్ మీట్ లు పెట్టి తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుంది కావున వనపర్తి నియోజకవర్గం ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మకండి.మన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి నిరంతరం వనపర్తి నియోజకవర్గం ప్రజల కోసం వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం మార్చి రెండవ తారీకు ఆదివారం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వనపర్తికి తీసుకురావడం జరిగింది. పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి 1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని తెలియజేయడం జరిగింది వనపర్తి నియోజకవర్గం కోసం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు నియోజకవర్గంలో ఎవరు మరణించిన ఎమ్మెల్యే సొంత డబ్బుతో మేఘన్న అభయం ద్వారా మరణించిన పేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది నిరంతరం ప్రజల క్షేమం కోసం పనిచేసే ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గంలో ఉన్నందుకు ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు ఎమ్మెల్యే సీఎం సహాయనిధి కింద సీఎంఆర్ఎఫ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలు లబ్ధిదారులకు వనపర్తి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున తీసుకువచ్చి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది కావున వనపర్తి నియోజకవర్గం ప్రజలందరూ రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)పోలీసుశాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం.వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన జిల్లా ఎస్పీ అన్ని రంగాల్లోనూ అతివలదే పోటీ, వారికి ఎవరు రారు సాటిఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీ మహిళ పోలీసుఅధికారులకు మరియు సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళా పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలు పలురంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి గారు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు బయటకు రానికాలంలో రుద్రమదేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరాగాంధీ దేశాన్ని పాలించారని అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలోశాంతి భద్రతల విషయంలో ఎస్సై నుండి హోమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పి ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, షీ టీమ్ ఎస్సై, అంజద్, శిక్షణ ఎస్సైలు, హిమబిందు, దివ్యశ్రీ,, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, మరియు సిబ్బంది, మహిళ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది..

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్యమైనదనీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.శనివారం వనపర్తి విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పురాణ చారిత్రక కాలలలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దిన విధానాన్ని వివరించారు.నేడు తల్లిదండ్రులు పిల్లల్ని గారాబం చేస్తూ చెడు అలవాట్లకు కారకులవుతున్న విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు.పిల్లల్ని మంచి సంస్కారవంతులుగా తయారుచేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉందని ఎస్పీ పేర్కొన్నారు.అరవై మందికి పైగా మహిళలను ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మచారి , బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, గణేష్,నరసింహ,భాస్కర్,రవి,గిరిరాజాచారి,గోపి,మాజీ కౌన్సిలర్స్ అలివేలమ్మ,జ్యోతి,కల్పన,సుకన్య,సువర్ణదేవి,సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర..

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత.అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు.చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ మంత్రివర్యులు.మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి,వాసంతి గార్ల ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు.మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.నిరంజన్ రెడ్డి వృద్ధులకు స్వయంగా వడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు.వాసంతి మేడం మాట్లాడుతూ కె.సి.ఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీలేని రుణాలు,కె.సి.ఆర్ కిట్టు ,ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పద్దారని అన్నారు.నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు.మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ,నందిమల్ల.శారద,ప్రమీలమ్మ,సుదర్శనమ్మ,మణెమ్మ,శివమ్మ,ఈశ్వరమ్మ,గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి గారు ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు.రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు.రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు.ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య,ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్,వనం.రాములు,రాళ్ళ.కృష్ణయ్య,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,మాణిక్యం,దిలీప్ రెడ్డి,జగన్నాథం,నాయుడు,గంధం.పరంజ్యోతి,చిట్యాల.రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

# పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

**- వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత**








ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం) శనివారం వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన న్యాయమూర్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కోర్టులకు వెచ్చించే సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, కోర్ట్ ఫీజు కూడా వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒకసారి లోక్ అదాలత్ పరిష్కారం అయ్యింది అంటే అది శాశ్వతంగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. నేటి లోక్ అదాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం 6,266 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. వాటిలో 2,663 క్రిమినల్ కేసులు కాగా, 8 సివిల్ కేసులు, 3,595 ప్రీ లిటిగేషన్ కేసులో ఉన్నట్లు చెప్పారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజనీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి రవి కుమార్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై జానకి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..



భద్రాచలం మార్చి 8 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంఅంబేద్కర్ సెంటర్లోగ్రామపంచాయతీ కార్మికురాలు సుజాతకు బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కావూరి సీతా మహాలక్ష్మి, బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలూరి ప్రియాంకలకు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాలు తో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కోకన్వీనర్ రేపాక పూర్ణ చంద్రరావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ్ కుమార్, బత్తుల నరసింహులు, గుంజ ఏడుకొండలు, రాజుదేవర నాగరాజు, అంబటి కర్ర కృష్ణ,కాపుల సూరిబాబు. దానియేలు ప్రదీప్,సతీష్, తన్నీరు సుబ్బారావు,అయినాలారామకృష్ణ,గోసుల శ్రీనివాసు, కొల్లిపాక శివ, గణేష్, రవి కిరణ్, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు



**- తెలిపిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం మార్చి 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవేదికగాఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,వివిధ రంగాలలో పనులుచేస్తున్నటువంటి స్త్రీలను వారి సేవలను గుర్తించి వారికి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సన్మానాలు చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ ని గౌరవంగా గుర్తించి, వారి సేవలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మరియు మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ప్రధాన యాగశాలను పరిశీలిస్తున్న స్వామీజీ మరియు కమిటీ సభ్యులు



**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**

భద్రాచలం మార్చి 8 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే అమ్మవారి ఆశ్రమంలో నిర్మిస్తున్న ప్రధాన యాగశాలను, శ్రీ అష్టలక్ష్మి పీఠవ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ మరియు కమిటీ సభ్యులు, నక్కా భాస్కరరావు, గాదె మాధవరెడ్డి, గొంగడి వెంకటరామిరెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, ఈ నెల 12 నుంచి 23 వరకు జరిగే శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి యాగం కార్యక్రమాలను, ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని కమిటీ సభ్యులకు సూచించారు. సుమారుగా 50 మంది వేద పండితులతో ప్రతిరోజు నిర్వహించే యాగ కార్యక్రమాలలో ప్రజలందరూ కూడా దంపతులుగా వచ్చి ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు అన్నదాన వసతి కార్యక్రమం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీఅష్టలక్ష్మిపీఠంవ్యవస్థాపకాచార్యులుపీతాంబరంరఘునాథచార్యులునక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీ రాజ్ )గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు )గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ.**



భద్రాచలం మార్చి 8 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటామస్) లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు ప్రచార వాల్ పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటామస్ గుర్తింపుతో మంచి ఫలితాలను సాధిస్తుందని అన్నారు. అనుభవం గల డాక్టరేట్ పొందిన ప్రొఫెసర్ల సాధ్యంలో మంచి ఫలితాలను సాధిస్తుందని తెలిపారు. విశాలమైన క్రీడా మైదానం అన్ని వసతులతో లేబరేటరీ విశాలమైన తరగతి గదులు లైబ్రరీ తదితర అవకాశాలతో విద్యనందిస్తున్నాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిగ్రీ విద్య కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లాలోని ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సద్వినియోగం చేసుకొని ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి అకాడమిక్ కోఆర్డినేటర్ డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు కళాశాల ఇంచార్జ్ పిడి పొట్లపువ్వు శ్రీనివాసరావు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక హారిక మరియు ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను అధిరోహించి సమాజ సేవలో పాల్గొంటాను



**- భవిష్యత్తులో మహిళలను అండగా ఉంటాను..**
**- జన్మదినోత్సవం సందర్భంగా నిజం న్యూస్ తో మాట్లాడిన చిన్నారి..**

చర్ల మార్చి8 ఉమ్మడి ఖమ్మం బ్యూరో. (నిజం చెపుతాం )జీవితంలో ఉన్నత లక్ష్యాలను అధిరోహించి సాటి మహిళలతో పాటు సమాజ సేవలో తనదైన ముద్రను వేస్తానంటుంది చిన్నారి కోడి రెక్కల పుష్కరిణి మహిళా దినోత్సవం రోజునే తన పుట్టినరోజు రావడం ఆనందంగా ఉందంటోంది. చిన్ననాటి నుండి చదువుల్లో రాణిస్తున్న మహారాణి నిజం న్యూస్ తో సరదాగా ముచ్చటించింది.. జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవడం తన ముందున్న లక్ష్యం అంటోంది! సమాజంలో నెలకొన్న రుగ్మతలను చేరిపేదుంకు



భవిష్యత్తులో కృషి చేస్తానని తెలుపుతోంది. నేటికీ మహిళలకు సరైన గౌరవం దక్కడం లేదని ప్రతి రోజూ దేశంలో ఎక్కడో ఓ చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండడం తనను కలచివేస్తోందని పేర్కొంది. ఇలాంటి సంఘటనలు రూపుమాపేందుకు రాబోయే కాలంలో తనవంతుగా కృషి చేస్తానని తెలిపింది. తన తల్లి దండ్రులు ఉన్నత చదువులు చదివి తనకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని తండ్రి కోడిరెక్కల రామకృష్ణ ఎంఎస్సీ, బీఈడీ పూర్తి చేసి స్టేట్ బ్యాంక్ రిలేషన్ షిప్ మేనేజర్ గా సికింద్రాబాద్ లో పనిచేస్తున్నారని, తల్లి ఎంఎస్సీ కెమిస్ట్రీ బీఈడీ పూర్తి చేసిందని తెలిపారు. తాను 5 వ తరగతి స్ట్రాబెర్రీ చైతన్యపురి పాఠశాల హైదరాబాద్ లో చదువుతున్నట్లు పేర్కొంది..

# ఇంకెన్నాళ్లు మాయమాటలతో.. మోసం చేస్తారు..

**- బిఆర్ఎస్ పార్టీ కి చర్ల మండల ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదు.**
**-బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు.. మోసం చేయడంలో దొందు దొందే..**
**- బహుజన్ సమాజ్ పార్టీ.. నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్**

చర్ల మార్చి 8 (నిజం చెపుతాం)చర్ల మండల కేంద్రంలో ని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో చర్ల బీఎస్పీ నాయకుల అత్యవసర సమావేశం శనివారం జరిగింది ఈ సమావేశానికి బీఎస్పీ పార్టీ భద్రచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న మాటలు వారు ఇస్తున్న పేపర్ ప్రకటనలు యంతో హాస్యాస్పదంగా ఉంటున్నాయని యంతో ఆశ్చర్యంన్నీ కుడా కలిగిస్తున్నాయని అన్నారు ఈతవాగు బ్రిడ్జ్ నిర్మాణం సాయిబాబ టెంపుల్ కు వెళ్లే రోడ్డు నిర్మాణం. ఏకలవ్య పాఠశాల నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని డిగ్రీ కాలేజ్ నిర్మించాలని ఇప్పుడు బిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చే యడం దెయ్యాలు వేదంతాలు వల్లించిన తీరుగా ఉందని అన్నారు గత పది ఏళ్లు ప్రజలు మీకు అధికారం ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి ఎలకబెట్టిందని సమస్యల పరిస్కారం చెయ్యలేకపోయిందని బిఆర్ఎస్ నాయకత్వాన్ని కొండా చరణ్ ప్రశ్నించారు బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో వుండి కూడా చర్లమండల ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు మీరు చెప్పే మాటల్లోనే మీరు ఇచ్చే పత్రికా ప్రకటన లోనే మీరు చర్ల మండల ప్రాంతానికి ఏమి చెయ్యలేదన్న విషయం సాక్షాలుగ నిలుస్తున్నాయి ఆరోపించారు అధికారం ఉన్నపుడు ఈ ప్రజా సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదని ఎద్దేవాచేసారు ఇంకెన్నాళ్లు ఈ మాయమాటలతో ప్రజల్ని మోసం చేస్తారని పది సంవత్సరాల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యల పరిష్కరించండి అని అడగటం సిగ్గుచేటు అని మండి పడ్డారు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించని బిఆర్ఎస్ పార్టీ కి చర్ల మండల ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదు అని నొక్కి చెప్పారు ప్రజలను మోసం చేయడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయి విమర్శించారు ఓట్ల కోసం



జరుగుతున్న రాజకీయ కుట్రలను ప్రజలు గమనించాలని అన్నారు మండల ప్రజలు ఆలోచించి బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తుందని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా పార్టీ నాయకులు ఐనవోలు శ్రీను,బత్తుల నాగేంద్ర,బోడ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన మామిడి భూమిక ను సన్మానించిన ఐద్వా బృందం



**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి....**
**- ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి....**

భద్రాచలం మార్చి 8 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీకి చెందిన మామిడి భూమిక పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ సాధించిన భూమికను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఏజె గౌతమి,ఎర్రం శెట్టి పూర్ణ, పట్టణ ఆఫీస్ బేరర్స్ యు జ్యోతి ,సుబ్బలక్ష్మి ,గడ్డం నాగలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీయే సృష్టికి మూలం... అన్ని రంగాలలో స్త్రీలు ముందు ఉండాలి..

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. వేడుకలు**

చర్ల మార్చి 8( నిజంన్యూస్) స్త్రీయే సృష్టికి మూలం స్త్రీ లేనిది సృష్టి లేదు స్త్రీని గౌరవించడం మన సంప్రదాయం స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతపురంఅంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళా శక్తికి హృదయపూర్వక వందనం మహిళల రక్షణ సాధికారత పురోగతికి కట్టుబడి సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు మనమంతా కలిసి పాటుపడుదాం అని అన్నారు అనంతరం గ్రామపంచాయతీ మహిళా కార్మికులు వారి చేసే కష్టాన్ని గుర్తించి వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతం పార్టీ కార్యాలయంలో ఉద్యమ నాయకురాలు బీర జ యమ్మ. మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి. మాజీ సర్పంచులు కుంజా కమల బెండ బోయిన లక్ష్మి వార్డు మెంబర్లు పోలూరు సుజాత కూరసుజాత. టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందమల్ల వాణి. ఉపాధ్యక్షురాలుకుప్పాలసౌజన్యలను శాలువతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు కాకి అనిల్ తడికల బుల్లెబ్బాయి



గాదంశెట్టి కిషోర్ సృజన్ కుక్కడపు సాయి తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాగుల జ్యోతికి ఘన సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగుల జ్యోతిని సత్కరించిన స్వచ్ఛంద సంస్థలుబాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై గో అత్యాచారాలు లాంటి ప్రధాన సమస్యలపై మణుగూరు సమీప గ్రామాలలో తన వంతు కర్తవ్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇటీవ రాష్ట్ర ప్రభుత్వం మరియు దుర్గాబాయి జ్యోతిబా ఫూలే జయంతి వేడుకల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో సామాజిక సేవలో పురస్కారాన్ని అందుకున్న మణుగూరు రైల్వే స్టేషన్ కొత్త కొత్తగూడెం గ్రామ నివాసి నాగుల జ్యోతిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు స్థానిక లైన్స్ క్లబ్ మరియు పినపాక మహాత్మా జ్యోతిబా ఫూలే బిసి వసతిగృహం ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కష్టాలను దిగమింగుకొని సమాజానికి ఏదో ఒక మంచి పని చేయాలని తపనతో అనేక ఆదివాసిగూడలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవ చేస్తున్న నాగుల జ్యోతి సామాజిక సేవలను సందర్భంగా వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్ కె సరిత, ఉపాధ్యాయులు అరుణ, దీప మణుగూరు లయన్స్ క్లబ్ సభ్యులు కే సత్య ప్రకాష్ రాధాకృష్ణ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# రాయల నాగేశ్వరరావు విగ్రహాన్ని ప్రారంభించిన ఇల్లందు

**- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

తిరుమలాయపాలెం మార్చి 8 నిజం చెపుతాం న్యూస్,,నిజాం నిరంకుశ దోపిడి పాలనను అంత మోదించే లక్ష్యంతో , ఆనాటి భారత కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యమై అనేక త్యాగాలు చేసి మట్టి మనుషులను పోరాట యోధులుగా బలిసిన ఆ పోరాట వారసత్వాన్ని తన కుటుంబంలో రాయల వెంకటనారాయణ. రాయల అప్పయ్య. రాయల సుభాష్ చంద్రబోస్. రాయల నాగేశ్వరరావు. రాయల చంద్రశేఖర్. యువకులుగా ఉన్నప్పుడు విప్లవాన్ని ఉనికి పుచ్చుకొని ఎమర్జెన్సీ కాలంలో గోదావరి విప్లవ రాజకీయ ప్రవేశించారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. సిపిఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకురాలు కామ్రేడ్ కే రమ అన్నారు. ఈరోజు పిండిప్రోలు గ్రామంలో అమరుడు రాయల నాగేశ్వరరావు రెండో వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు. సభకు ముందు అజ్ఞాత సూర్యుడు అడవి బిడ్డ ప్రతిఘటన ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవి అన్న విగ్రహానికి పూలమాల అర్పించి నా సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య ఆవిష్కరించారు రాయల నాగేశ్వరరావు రెండో వర్ధంతికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిండిప్రోలు గ్రామ కార్యదర్శి పులుగుజు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో కామ్రేడ్ గుమ్మడి నరసయ్య .కే రమ పాల్గొని మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో గోదావరి లోయ విప్లవ రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజా సంబంధాలను మెరుగుపరిచేందుకు అభివృద్ధి చేశాను అంకితమై పని చేశారని పోలీసు నిర్బంధాలను పెత్తందారుల ఆగడాలను ముఖ్యంగా దమ్మెగూడెం నాగేశ్వరరావు అరాచకాలకు వ్యతిరేకంగా యువకుల్లో స్పూర్తిని మించి ప్రజలను కూడగట్టి పోరాటం చేశారని అన్నారు. రాయల నాగేశ్వరరావు ప్రజాపాల డివిజన్ నాయకులుగా ఎదిగి 1981లో మొదటిసారిగా సర్పంచ్గా ప్రజలు గెలిపించుకున్నారని 1988లో, 1995లో ఎంపీటీసీగా ఎన్నికై తిరిగి సర్పంచిగా ప్రజలు గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని వారు



కొనియాడారు. రాయల నాగేశ్వరరావు ఆదర్శ కమ్యూనిస్టుగా మల్లెపువ్వు వలె తెల్లగా మెరిసే ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం శ్రమించి గ్రామంలో హై స్కూల్, జూనియర్ కళాశాల, పశువుల సంత, పశువుల ఆస్పటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ ట్యాంకులు, తాగునీటి వసతి కొరకు బావులు తవ్వడం కరువు మండలంగా ఉన్న తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక నిర్మించిన నాయకుడని. పేదలు దళితుల పట్ల ప్రత్యేక అభిమానం కలిగిన మనిషి వారికి ఆత్మబంధువుల మారారని కుట్రలు, కుతంత్రాలు, మాయలు, మర్మాలు ఎరగని మహానీయుడు రాయల నాగేశ్వరరావు అని అన్నారు. రాయల వెంకట్ నారాయణ అడుగుజాడల్లో కామ్రేడ్ రాయల అప్పయ్య. రాయల సుభాష్ చంద్రబోస్. రాయల నాగేశ్వరరావు. రాయల చంద్రశేఖర్. కల్లూరు వాసయ్య. రాయిండ్ల గురవయ్య. రాయిండ్ల చంద్రయ్య. షేక్ చిన్న మల్సూర్ పెద్ద మల్సూరు తెలంగాణ సాయుధ పోరాట యోధులతో కలిసి పోరాటం చేసిన యోధుడు నాగేశ్వరావు అని గుమ్మడి నరసయ్య. కే రమ వారి సేవలను గుర్తు చేశారు. 9 మార్చి 2025న రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతం చేయాలని సభకు ముందుగా పెవిలియన్ గ్రౌండ్ నుండి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని యువకులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని. ఈ కార్యక్రమంలో గుర్రం అచ్చయ్య. పుసులూరి నరేందర్. కమ్మ కోమటి నాగేశ్వరరావు. బందెల వెంకయ్య. తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఆరంపల వెంకన్న. కూసు ఆర్ శివలింగం. రాయల రవికుమార్. జి రామయ్య. మల్లీది నాగేశ్వరరావు. కోలేటి నాగేశ్వరరావు. బానోత్ శంకర్. ఎడ్లపల్లి నవీను. గోకినపల్లి సరోజిని. గొడుగు విజయ్. పుసులూరి పుల్లయ్య. రాయల రాజా. మాజీ ఉపసర్పంచ్ గోపోజి ఆశీర్వాదం పరికపల్లి మధు గోకినపల్లి నవీన్ బోస్ కత్తుల మల్లయ్య. కలపాల జయమ్మ. వీరబాబు. చామకూరి రవి. నామ అప్పారావు. ఉన్నం నరేష్. తదితరులు పాల్గొన్నారు

## జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు



భద్రాచలం మార్చి 8 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వృత్తులలో రాణిస్తూ కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దుతున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు. వీరిలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, జయ భారతి హాస్పిటల్ డాక్టర్ జయ భారతి, ఎంతోమంది అనాధలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న సరోజిని వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు సరోజిని, భద్రాచలం సారపాక చుట్టుపక్కల వారికి ఎంతోమంది పిల్లలకు క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తున్నటువంటి వెంపటి శ్యామల టీచర్ వీరిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జేడి ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సి సభ్యులు కడాలి నాగరాజు, యూసఫ్ మియా, కుమారి శర్వాణి పాల్గొన్నారు.

## మణుగూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 8(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ , మహిళా సంఘాలు కలిసి ఈ వేడుకలను నిర్వహించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మహిళ పారిశుద్ధ్య కార్మికులకు స్నేహ గార్డెన్ నందు మరియు మహాత్మా గాంధీ జ్యోతి పూలే బిసి గర్ల్స్ హాస్టల్ నందు మరియు లైన్స్ క్లబ్ నందు వివిధ సంస్థల వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్నేహ గార్డు నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు. స్వేచ్ఛకిట్టీ మహిళలు పలువురిని సన్మానించిన స్వేచ్ఛ సభ్యులు మున్సిపల్ ఉద్యోగి హెచ్. ఎల్లమ్మ కి ఆరోగ్యశాఖ ఏఎన్ఎం రాధ కి పోలీసు శాఖ ఐఎఎస్ మహిళా అధికారులకు సన్మానించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మహిళా సాధికారత గురించి మాట్లాడారు పలు రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించడం జరిగింది. స్వయం సహాయ సంఘాల మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. విద్య, వైద్య, రాజకీయ, సామాజిక సేవ రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న మహిళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రముఖ మహిళా నాయకులు మాట్లాడుతూ, "మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి కీలకం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి" అని అన్నారు. మణుగూరు పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవం: సందర్భంగా మణుగూరు పోలీస్ స్టేషన్ లో మహిళ పోలీసులకు ఘన సన్మానం.... పాల్గొన్న సీఐ సతీష్ కుమార్, ఎస్సై రంజిత్, సిబ్బందిమహాత్మ గాంధీ జ్యోతి బాపు పూలే గర్ల్స్ హాస్టల్స్:గర్ల్స్ హాస్టల్ నందు మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా ఎయిడ్ ఎన్జీవో మహిళ నాగుల జ్యోతిని సన్మానించారు అదేవిధంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లాయర్ కవిత ఎయిడ్ ఎన్జీవో నాగుల జ్యోతి గంటా రాధా మరియు పలువురు మహిళలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్



సభ్యులు మరియు మాత్మ గాంధీ జ్యోతి పూలే బి సి గర్ల్స్ హాస్టల్ ప్రిన్సిపల్ కే సరిత టీచర్స్ పాల్గొన్నారు.

## -మందు పాత్ర పేలి యువతికి గాయాలు



చర్ల మా మార్చి 8 (నిజం చెపుతాం ) ఉమ్మడి ఖమ్మం బ్యూరో.. చతీష్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా లో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి శనివారం బీజాపూర్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కుంజా పాండే యువతికి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు పోలీసుల సహకారంతో ప్రధమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు

## అంతర్జాతీయమహిళా దినోత్సవం. నాడే మావోల ఘటన..మందుపాతరపేలి.. మహిళకు తీవ్ర గాయాలు..



చర్ల మా మార్చి 8 (నిజం చెపుతాం ) ఉమ్మడి ఖమ్మం బ్యూరో.. చతీష్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా లో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి శనివారం బీజాపూర్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కుంజా పాండే యువతికి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు పోలీసుల సహకారంతో ప్రధమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ముగ్గురు లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన



**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- ఘన స్వాగతం పలికిన లంక మల్లారం గ్రామ ప్రజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో పూనం కృష్ణ, పాయం అద్దెమ్మ , పాయం అలివేలు సొంత స్థానాలలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన లిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు శివ సైదులు మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట,మార్చి-08,(నిజం చెపూతాం ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు, మహిళలు ఎంతో మార్పు చెందిన ఈ ఆధునిక ప్రపంచంలో కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్రబిందువులుగా నిలుస్తున్నారన్నారు. చరిత్రను పరిశీలిస్తే రాణి రుద్రమదేవి



సావిత్రీబాయి పూలే ఇందిరాగాంధీ లాంటి అనేకమంది తమ ప్రతిభతో ధైర్యసాహసాలతో అంకితభావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు సమాన అవకాశాలు అందిస్తూ ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈసందర్భంగా తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మహిళా కమిటీ సభ్యులను గ్రామ మహిళా కమిటీ సభ్యులను మహిళాఉద్యోగులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నండ్రు రమేష్. పణి. బాబి. నవీన్. అశోక్. తదితరులు పాల్గొన్నారు,

## సిపిఐ అశ్వరావుపేట రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట,మార్చి-08,(నిజం చెపుతాం)అశ్వారావుపేట మున్సిపాలిటీగా అవతరించిన సందర్భంగా సిపిఐ అశ్వారావుపేట రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏడుగురు సభ్యులతో కూడిన నూతన కమిటీ లో గన్నిన రామకృష్ణ(గౌరవ అధ్యక్షులు), సయ్యద్ జైనలావుద్దీన్(ప్రధాన కార్యదర్శి), దాచేపల్లి వీరభద్రం (కోశాధికారి),కలపాల అంజి (అధ్యక్షుడు), నూకవరపు వెంకటరమణ (వైస్ ప్రెసిడెంట్), అల్లాడి రామకృష్ణ (ఉపాధ్యక్షులు), మూతినేని సుబ్రహ్మణ్యం (సహాయ కార్యదర్శి) గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ నూతన కమిటీలో ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలోని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పనిచేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, రైతులతో మమేకమై వారి సమస్యలపై పోరాటం చేయాలని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, అదేవిధంగా నూతన నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ నూతన కమిటీలు ఎన్నికైన ప్రతి ఒక్కరు రైతుల సమస్యలపై చురుకుగా పని చేయాలి అన్నారు. ది.19.03.2025 (బుధవారం) న రైతు సమస్యలపై పాల్వంచ మండలం జగన్నాధపురం లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏ ఐ కె ఎస్) జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట టౌన్ సెక్రెటరీ నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వారావుపేట జాయింట్ సెక్రటరీ లు జోగి రాజు, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం,మహిళా సంఘం నాయకులు సత్యవతి, కనితి శ్రావణి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి,షేక్ రసూల్ బీ, రైతు సంఘం నాయకులు సయ్యద్ జైనులావద్దీన్, నూకవరపు వెంకటరమణ, మూతి నేను సుబ్రహ్మణ్యం, కలపాల అంజి,ఏఐటీయూసీ నాయకులు షేక్ అబ్బాస్ మరియు రైతు



సంఘం, సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూసే ధోరణి మారాలి

**- ముస్లిం జనసంఖ్య ఆధారంగా అన్ని పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలి:-**
**- ముస్లిం ఐక్య సంఘం మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా డిమాండ్**

బోనకల్, మార్చి 8 నిజం చెపుతాం:మండల పరిధిలోని, ముష్టికుంట్ల గ్రామంలో కొత్త మసీదు నందు జరిగిన సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ తాజా తెలంగాణ కుల గణన ఆధారంగా ముస్లిం జనసంఖ్య అనేక ప్రాంతాల్లో చాలా ప్రాధాన్యంగా ఉందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జన సంఖ్య ప్రకారం ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలకు డిమాండ్ చేశారు. ప్రతి రాజకీయ పార్టీ ఇప్పటివరకు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించింది అని, ఇప్పుడు ఈ స్థితి మారాలి అన్నారు. ముస్లిం సమాజం హక్కుల రక్షణ కోసం ముస్లింలకు వారి సంస్కృతి, భాష ,అభ్యంతరాలు మరియు అవసరాలకు సరిపోయే విధంగా ప్రాతినిధ్యం ఇవ్వడం వలనే సమానత్వం ,న్యాయం అందుతుందన్నారు. మండలంలో వివిధ రాజకీయ



పార్టీల్లో ఉన్న ముస్లింలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని ముస్లిం స్మశాన వాటికల అభివృద్ధికి, మండల కేంద్రంలో ఉర్దూగర్ (షాది ఖానా) నిర్మాణానికి, మసీదులలో మౌలిక సౌకర్యాలకు నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి విజ్ఞప్తి చేశారు.రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ , మండల ఇంచార్జ్ %డ%సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు హుస్సేన్ సెంట్రల్ కమిటీ సౌజన్యంతో తోఫా వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఈరోజు ముష్టికుంట్ల గ్రామంలో రెండు నిరుపేద కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ముస్లిం ఐక్య సంఘం సభ్యత్వాన్ని త్వరగా పూర్తి చేయాలని మస్జిద్ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు . ఆదివారం మధిర లో జరిగే సెంట్రల్ కమిటీ సమావేశానికి మండల కమిటీ సభ్యులు హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి చాంద్ సాహెబ్ , సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా ,ఉపాధ్యక్షులు షాజహాన్, కార్యదర్శి రఫీ, కమిటీ సభ్యులు రంజాన్, డాక్టర్ హసన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో మోడీ విష్ట హెూమ్స్ కుటుంబాల ఐక్యత అభినందనీయం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 8.( నిజం చెబుతాం)కాలనీ అంతా ఒక మాట ఒక బాటగా కలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న మోడీ విస్టా హెూమ్స్ కుటుంబాల ఐక్యతను చూస్తే ముచ్చటేస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోడీ విస్టా ఓమ్స్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుక, సీసీటీవీ కెమెరాల ప్రారంభం స్వచ్ఛ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.విస్టా ఓమ్స్ అధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విష్ట హెూమ్స్ లో మంచినీటి బిల్లు సమస్యపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో తక్షణమే చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. విష్ట కాలనీ గేట్ నుంచి మెయిన్ రోడ్డు సమస్య విషయమై చర్యలు తీసుకుంటానన్నారు ముఖ్యంగా విస్టా హెూమ్స్ కుటుంబాలకు ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, చర్లపల్లి డివిజన్ కన్టెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, పాండాల శివకుమార్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వీరబ్రహ్మం, కళ్యాణ్ బోన్ల, జై కృష్ణ, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది:జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్

**- పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం .**
**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**



జగిత్యాల, మార్చి 8 (నిజం చెపుతాం) మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి ఎస్పి గారు ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సంధర్బంగా ఎస్పి గారు మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు ,డిఎస్పి లు రఘు చంధర్ ,రాములు, మహిళా ఎస్.లు గీత,



సుప్రియ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, %వాదీ% ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో ఆకట్టుకున్న భరతనాట్యం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 8 (నిజం చెబుతా0)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చారుకేశి ఫైన్ ఆర్ట్స్ గురువులు శిష్య బృందం వారు భరతనాట్యం కోలాటం, మరియు కర్ణాటక గాత్ర కచేరి నిర్వహించారు. భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మల్లరి, కోలాటం, శ్రీ రాఘవం, తులసీదాస్ భజన, తిల్లాన అంశాలను నిత్యశ్రీ, లోహిత, ధనుష్క,అక్షర, నవరత్న, ఆముక్తరెడ్డి, రుహిక, అద్వైత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. కర్ణాటక గాత్ర కచేరీలో రామకోదండ రామ, గణేశా, చక్కని తల్లికి, నగుమోము, పలుకే బంగారమయేహ్నా, ముద్దుగారే యశోద, కృతులను వంశిక, వర్ణిక, మోక్ష శ్రీ, వైష్ణవి, సంవిక, సుహానా,లక్షిత, గురువులు శ్రీమతి స్వర్ణ మంగళంపల్లి కచేరి అందరిని ఆకట్టుకున్నవి.

## ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 8 ( నిజం చెబుతాం ) శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంజుల, స్వప్న, స్వర్ణలత, రవళి గార్ల నిర్వహణలో భగాయత్ హెచ్ఎండిఏఅవుట్ 8 ఎకరాల పార్క్ స్థలంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పన పాల్గొన్నారు. బైర్ల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలను ఆటల, పాటల, సాంస్కృతిక, కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ ఆటల పాటల కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదగా తగు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ వేడుకలలో చిన్నారులు సాంస్కృతిక



కార్యక్రమాలతో వీక్షకులను ఎంతో ఆకట్టుకోవడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ పోలీస్, వైద్య, మున్సిపల్, శాఖలలో విధులు నిర్వహించే వారిలో ఉత్తమ మొదటి ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్, ఉత్తమ మొదటి ఇద్దరు నర్సులు, ఉత్తమ మొదటి ఇద్దరు పారిశుద్ధ కార్మికురాలకు వారి ప్రతిభకు తగు గౌరవాన్ని ఇస్తూ వారిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి శాలువతో సన్మానించి తగు బహుమతులు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో అసోసియేషన్



సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు, సంగమేశ్వర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివప్రసాదరావు, అంజిరెడ్డి, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిరంజీవి, చంద్రశేఖర రావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర చౌదరి, గణేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ సాగర్, కోటేశ్వరరావు, అత్యధిక సంఖ్యలో మహిళలు, భగాయత్ వాసులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపునీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే






మేడ్చల్ జిల్లా ప్రతినిది / ఉప్పల్మార్చ్ 8(నిజం చెబుతాం)చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఫేస్ 3 ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నీ ఏర్పాటు చేసిన ఫేస్ 3 ఇండస్ట్రియల్ వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, చైర్మెన్ రూషి రెడ్డి, గోపాల్, గోవింద్ రెడ్డి, ప్రెసిడెంట్ మియ్యపురం రమేశ్, సునీల్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ బబ్బర్ ఆలీ సతీష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ కు శుభాకాంక్షలు తెలిపిన గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 8 (నిజం చెబుతాం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి కి. తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు. శ్రీలత యాదవ్,బండ వినేష్,ఎరువ అశోక్,అనిత.భాష,నవీన్. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు...



**- మహిళలే ఈ సృష్టికి మూలం.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 8 (నిజం చెబుతాం)హాబ్సీగూడ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ వి ఎం గ్రాండ్ బన్క్వెట్ హాల్ రామంతపూర్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ సోదరీమణులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.
స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ చారి,మాజీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,లక్ష్మి నారాయణ, కైలాష్ పాతి గౌడ్, యాదయ్య, మహిళ సోదరీమణులు సరిత గౌడ్ , మాజీ అధ్యక్షురాలు యాదమ్మ, రజిత రెడ్డి,

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 8 ( నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.టీవీ కాలనీ, ఉప్పల్ బాగాయత్ లో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భాగాయత్ అసోసియేషన్ ,టీవీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ పటేల్



మేడ్చల్ జిల్లా బదిరెడ్డి ఉప్పల్ మార్చి 8 (నిజం చెబుతాం) శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్. ఈ మీరేకు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉప్పల్ అసెంబ్లీ లో ఉన్న డివిజన్ లలో యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డివిజన్ మరియు నియోజకవర్గం కమిటీ లు త్వరలో అధ్యక్షుడితో కలిసి పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యూత్ కాంగ్రెస్ బలోపేతం కొరకు తను వొంతు సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కరిక్రమంలో మల్లాపూర్ అధ్యక్షులు జయంత్ మరియు మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ కమిటీ వినేష్ పర్వేష్ రేవంత్ పాషా సాయి రఘు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అంబర్పేట్: మార్చ్08( నిజం చెబుతాం)సందర్భంగా అంబర్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో న్యూ పటేల్ నగర్,పటేల్ నగర్ కి చెందిన పారిశుధ్య కార్మికుల నీ ముఖ్య అతిథిగా విచ్చేసి సన్మానించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసి పారిశుధ్య కార్మికులనీ ఘనంగా శాలువాతో సన్మానించి వారికి స్వీట్ బాక్స్ లని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు,మరియు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలను అన్ని రంగాల్లో ముందుండే విధంగా కేసీఆర్ గారి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అందులో భాగంగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లాంటి పథకాలు,మహిళల భద్రతకు షి టీమ్స్ ఏర్పాటు చేయడం, కెసిఆర్ కిట్టు లాంటి పథకాలు ఏర్పాటు చేసి మహిళలను అన్ని విధాలుగా అండగా నిలవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,శివ, మహిళా నాయకులు సునీత, అనిత,శ్రీదేవి,పావని,భార్గవి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందంతోనే బిజెపి విజయం



మాడ్గుల మర్చి 08(నిజం చెపుతాం): ఢిల్లీలో చక్రం తిప్పుతామన్న బిఆర్ఎస్ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎందుకు పోటీ చేయలేదో బిఆర్ఎస్,బిజెపి ది ఫెవికాల్ బంధానికి ఈ ఎన్నికలు నిదర్శనం అని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య అన్నారు.ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం బిఆర్ఎస్,బిజెపి పార్టీల చీకటి ఒప్పందంతోనే బిజెపి విజయం సాధించిందని వారు విమర్శించారు.కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కడ చెక్కు చెదరలేదని వారు ధీమా వ్యక్తంచేశారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ చేసిన అడ్డగోలు అవినీతితో కేసీఆర్ కుటుంబం అనేక కేసులలో ఇరుక్కుని,దీంతో క్విడ్ ప్రోకో పద్ధతిన బిఆర్ఎస్,బీజేపీలు వారి స్వలాభం కోసం పనిచేస్తున్నారని వారు ఎద్దేవ చేశారు.గత పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఈ ఒప్పందాలు అమలు అవుతూనే,పార్లమెంట్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ పూర్తిగా లోపాయకారి ఒప్పందంతో బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే 8 స్థానాల్లో బిజెపి విజయం సాధించిందని వారు గుర్తు చేశారు.అందులో భాగంగానే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడ బిఆర్ఎస్ కు 22 మంది ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు ఉన్నా ఓటమికి భయపడి బీజేపీ కి బిఆర్ఎస్ మద్దతిచ్చి గెలిపించిందని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి గెలవలేదు అంటున్న బిఆర్ఎస్ గత ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీకి జీరో వచ్చిందని గుర్తు చేసుకోవాలన్నారు.బిజెపి పార్టీకి ఇది తాత్కాలిక విజయమే అని ఈ ఎన్నికలకు రాబోయే ఎన్నికలకు ఏమి సంబంధం, ఉండదని వారు వివరించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..





శేరిలింగంపల్లి, మార్చ్ 08 నిజం చెపుతాం ప్రతినిధి ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ మసీద్ బండ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళశ్రేణలు మరియు జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందితో గౌరవ విధంగా కేక్ కట్ చేసి శాలువాలు కప్పి చీరలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు... "మహిళలు అన్ని రంగాలలో ఉత్తమంగా ప్రదర్శించాలి. విద్యార్థులు ఉత్సాహంతో చదివితే, వారు గొప్ప ఎత్తును చేరుకుంటారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు ఇచ్చి గొప్ప కృషి చేశారు. మహిళలు పురుషులతో పోటీ పడి, అన్ని రంగాలలో ముందుకు సాగాలి." అని అన్నారు. రమాదేవి, ఆశ మారోజు, స్వరూప, సుజాత, దివ్య, నిరూప, స్వర్ణలత, సంగీత, శాంతి, వి మనీలా, బిపాషా, భాగ్యలక్ష్మి, పుష్పలత, స్వప్న, మహేశ్వరి, శశికళ, భవాని, కే ఎన్ రాములు, లింగం శ్రీనివాస్, డాక్టర్ రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, వెంకటాచారి, స్వామినాథ, సురేష్, సాయి నందన్, రవి, గంగాధర్ గౌడ్, మున్నా, శ్రీకాంత్ యాదవ్, సత్య నారాయణ గౌడ్. స్వామి ముదిరాజ్, శివాజీ, అనిల్ యాదవ్, సంపత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, వినయ్, సతీష్, ప్రవీణ్ యాదవ్, శివ యాదవ్, సంతోష్ యాదవ్, మాజిత్ షేక్, సునీల్, కృష్ణ వి మహేష్. సీనియర్ నాయకులు మహిళా నాయకలు యూత్ సభ్యులు ఇతర తదితరులు ఈ కార్యక్రమంలో అందరి సహకారంతో విజయవంతంగా జరిగింది.

# యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, మార్చ్ 08 నిజం చెపుతాం ప్రతినిధి ( శ్రీకాంత్ ) : – అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కు చెందిన జేపీ నగర్, ఏమ్ఏ నగర్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, వీడియా కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, ప్రగతి ఎన్క్లేవ్, మయూరి నగర్, బీకే ఎన్క్లేవ్ కాలనీలోని వివిధ రంగాల్లో సంగీతం, రాజకీయం, ఆశ వర్కర్స్, సామాజికసేవా, బాలగోకులం, ఫిట్నెస్ కోచెస్, సోషల్ మీడియా, ఐటీ శాఖ, కమ్యూనిటీ సర్వీస్, మరిన్ని విభాగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకి అవార్డులను ప్రదానం చేసి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ వారు చేసిన సేవ కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ముమ్ముందు మరెన్నో చేసి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని కోరారు. మహిళాలకు ఏ అవసరం వచ్చినా అందరికీ అండగా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు రవి కుమార్, శరత్, వినోద్, వాసు, శ్రీరామ్, రాజేష్, మండూరి,కృష్ణ, వంశీ,సింహాచలం,గురువులు,ప్రవీణ్,నాగసాయి,చారి, సాయి,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు ఖర్చు చేసి నిర్మించిన షి-టాయిలెట్స్ మహిళలకు అందుబాటులో లేకుండా నిరుపయోగంగా పడి ఉండడం ఎంతో బాధాకరం






శేరిలింగంపల్లి, మార్చ్ 08 నిజం చెపుతాం ప్రతినిధి ( శ్రీకాంత్ ) : – చందానగర్ సర్కిల్ ఆఫీస్ పక్కనే, ఈ షి-టాయిలెట్స్ విరిగిపోయిన తలుపులు, చుట్టూ చెత్త, తాగి పడేసిన మందు సీసాల మధ్య శిథిలావస్థలో ఉండటం ఘోరమైన నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజలకు సౌకర్యంగా ఉండాల్సిన ఈ వసతి, అధికారి కానీ, ప్రజాప్రతినిధి కానీ పట్టించుకోకపోవడం బాధాకరం. జనసేన పార్టీ తరఫున, తక్షణమే దీనిపై దృష్టి పెట్టి, షి-టాయిలెట్స్ ను మరమ్మతులు చేసి తిరిగి వాడకంలోకి తేవాలని డిమాండ్ చేస్తున్నాము. అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. పురుషులతో సమానంగా, రాజకీయాలతో సహా అన్ని రంగాలలోనూ మహిళలు రాణించాలని ఆకాంక్షిస్తున్నాము. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, జనసేన శేరిలింగంపల్లి ఇన్చార్జి డా. మాధవ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన వీరమహిళల సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం కేక్ కట్టింగ్ కార్యక్రమం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉలిసి శ్రీనివాసరావు అరుణ్ ,హరి నాయక్ , రాజేష్ నిరంజన్ ,ప్రదీప్ సరోజ్ పంతాల రంగా కనకయ్య నాయుడు శివ శ్రీనివాసరావు సాయి వెంకట్రావు అడ్డాల భూలోకరావు నరసింహారావు నాగిశెట్టి రవి తేజ భద్ర , రాహుల్ సుధాకర్, విజయ్, రాజేష్ మరియు వీర మహిళలు పుష్పలత నాగలక్ష్మి మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# డ్రీమ్ ఫర్ గుడ్ గుడ్ సోసైటీ ఆధ్వర్యంలో




శేరిలింగంపల్లి, మార్చ్ 08 నిజం చెపుతాం ప్రతినిధి ( శ్రీకాంత్ ) : – అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ గోకుల్ ప్లాట్స్ లో శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వై ఆర్ శ్యామల మాట్లాడుతూ "డబ్బున్న వారికి చదువు ఆభరణం– పేదవారికి చదువు ఆయుధం "అంటూ ప్రతి పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. మాతృభాష తెలుగును మర్చిపోరాదని చెబుతూ తెలుగులో చదువుకున్న వారెందరో చాలా ఉన్నత స్థాయికి వెళ్లారని, తెలిపారు. తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల వివక్ష చూపకుండా గౌరవించి చదివించాలని పిలుపునిచ్చారు. హైదర్ నగర్ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకురాలు జోషి అరుణశ్రీ మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డల మీద అతి ప్రేమ చూపకుండా బాధ్యతాయుతంగా చదువుకునే విధంగా చూడాలని అన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకుంటే భవిష్యత్తులో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవడానికి సాధ్యపడుతుందని కనుక క్రమం తప్పకుండా స్కూల్ కు వెళ్లాలని అన్నారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ నాయకులు చావా అరుణ, కళ్యాణి, పద్మావతి, గొర్రెపాటి వివేక్, జయలక్ష్మి తోపాటు విద్యార్థులు,వారి తల్లులు మరియు కాలనీలో మహిళలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లీన్ ఫర్ గుడ్ సొసైటీ ముఖ్య అతిథిగా పాల్గొన్న వై. అర్. శ్యామల, అరుణశ్రీ లతో పాటు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ మార్చ్ 8 శనివారం ( నిజం చెపుతాం న్యూస్ )కరీంనగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి సలహాలు, సూచనలు, సహకారం తో తాము ఎంతోమందికి సహాయాన్ని అందిస్తూ, సామాజిక సేవలో ముందుకు వెళుతున్నాం అన్నారు. మహిళా అభివృద్ధికి, సంక్షేమానికి, శ్రేయస్సు కోసం ఆయన చేసున్న సేవలో మేమందరం ఎప్పటికి తోడుగా నిలుస్తాం అని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రము లో ఈరోజు అనేక రంగాల్లో తమా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నటు వంటి మహిళలని గుర్తించి వారికి సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమమే తమ సంస్థ ధ్యేయం అని ఆమె పేర్కొన్నారు. మహిళల సంక్షేమ అభివృద్ధికి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ బాటలు వేశారని రాజేశ్వరి కొనియాడారు. సౌత్ ఇండియా చైర్మన్ డా. గంప హనుమ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డా. జూపెల్లి తిరుమల రావు, రాష్ట్ర చైర్మన్ డా. లోయపల్లి నర్సింగరావు తో పాటు పలువురు ప్రతినిధులు మహిళా మణులకు మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళాలు అన్ని రంగాలలో రాణించాలి




మాడ్గుల మార్చి 08(నిజం చెపుతాం): మహిళాలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని బిజెపి యువ నాయకుడు దామర్ల అశోక్ అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇర్విన్ గ్రామపంచాయతీ పారిశుద్ధ మహిళా కార్మికులను ఇర్విన్ గ్రామ బిజెపి నాయకులు గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా పారిశుద్ధ కార్మికులు కొప్పు దానమ్మ,ఈదుల యాదమ్మ, బుచ్చమ్మ,లక్ష్మమ్మలను శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని,నేటి సమాజంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన గౌరవం దక్కాలని బిజెపి నాయకులు దామర్ల అశోక్,హరీష్ రెడ్డి, రాజు రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బాతుక రమేష్, మారం రాములు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవిద్దాం... మహిళలను ఎదగనిద్దాం



## షాద్ నగర్ మహిళా పోలీసులకు సన్మానించిన బిజెపి నాయకులు

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో మహిళా పోలీసులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు ప్యాట అశోక్ , చెట్ల వెంకటేష్ , మల్చలం రాము , జె నర్సింహా , గజ్జల ప్రవీణ్, సత్యనారాయణ, కాసోజు శివ, గోపాల్ నాయక్, లింగయ్య, కిరణ్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూమహిళలు, భూగర్భం లోని మైనింగ్ సెక్టార్లలో మొదలుకొని అంతరిక్షం లో స్పేస్ వాక్ వరకు అన్ని రంగాలలో రానిస్తున్నారని అన్నారు.జగతికి మూలం మహిళ అని , మహిళలకునిత్యం అండగా ఉంటూ మహిళలను గౌరవించుకుందాం అని అన్నారు.మహిళల సాధికారత జరిగినప్పుడు సమాజం అద్భుతంగా అభివృధి జరుగుతుందని అన్నారు. మహిళల భద్రత కోసం పోలీసులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి, వ్యాపారాల కోసం, ఇతర పనుల నిమిత్తం ఈ ప్రాంతానికి వస్తున్నవారు ప్రశాంతంగా ఉంటున్నారంటే కారణం పోలీసులున్నారు. ఎప్పుడూ పోలీసులపైనే ఆధారపడకుండా.... ప్రతి మగవాడు ప్రతి మహిళను తమ ఇంట్లో ఒక ఆడబిడ్డలాగా చూస్తే మహిళలు క్షేమంగా ఇంటికి తిరిగి రాగలుగుతారని చెప్పుకొచ్చారు. ఇటీవలి కాలంలో మత్తు మన జీవితాలను చిత్తు చేస్తోందని.. మన గౌరవాన్ని తగ్గిస్తోందన్నారు. మాదకద్రవ్యాల నుంచి ఈ సమాజాన్ని చైతన్యవంతంగా మార్చాలన్నారు. మహిళల రక్షణకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 'మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ.. మహిళలను ఎదగనిద్దాం... మహిళలను గౌరవిద్దాం.... మహిళలను ఆత్మ గౌరవంతో తలెత్తుకొని తిరుగనిద్దాం' అని అన్నారు. ఇందులో భాగంగా ఎస్ ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ పద్మ, శిరీష, తిరుపతమ్మ,రమాదేవి, రాజేశ్వరి లను అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశార

# ప్రాణదాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం




ఆదిలాబాద్ మర్చి 08 ( నిజం చెబుతాం ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాణదాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో మహిళలు యువకులు రక్తాధానం చెయ్యడం జరిగింది అలాగే రిమ్స్ హాస్పిటల్ లో నిరంతరం రోగులకు సేవలు అందిస్తున్న మహిళా సిబ్బంది ని సన్మానించడం జరిగింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో కష్టపడుతున్నారు వారి లేని సమాజం లేదు వారి గౌరవించడం రక్షించుకోవడం మన బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ దినేష్ ఓం ప్రకాష్ వినోద్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ వివక్షత ఆగదా




**- ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 08(నిజం చెపుతాం)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సభ జరిగింది ఈ సభలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ నేటికీ మహిళలపై వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పై దాడులు అన్ని రకాల అత్యాచారాలకు వ్యతిరేకంగా పరువు హత్యలను ఆపాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలు అణిచివేతకు వివక్షతకు గురవుతూనే ఉన్నారని సామ్రాజ్యవాద విష సంస్కృతి నాటినాటికి విస్తరిస్తుందని,దేశంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు భద్రత కరువైందని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పురుషులతో పాటు సమానంగా పనిచేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇచ్చి వివాక్షత కొనసాగిస్తున్నారని,పని స్థలాల్లో మహిళలు రోజురోజుకు వేధింపులకు గురవుతున్నారని అన్నారు. స్త్రీపురుష సమానత్వంపై పోరాడాలని ఆధిపత్య పితృ స్వామి భావజాలాన్ని వ్యతిరేకించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు. స్త్రీ ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతిక రంగాన్ని అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించి రాణించాలని అప్పుడే స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మను చూస్తున్నారే తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మణిపూర్ లాంటి ఘటనలు సృష్టిస్తుందని వారన్నారు పరువు హత్యల పేరుతో టి ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా మహిళలను పురుషులను చంపుతున్నారని స్త్రీపురుష సమానత్వం నేటికీ సాధించలేకపోతున్నాము అన్నారు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయింది అని గొప్పలు చెప్పుకుంటున్న మహిళల పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉంది అని అన్నారు 13 నిమిషాలకు ఒక్క మహిళ మరణ వార్త వినే పరిస్థితి దేశంలో ఉంది అని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీపురుష సమానత్వం పై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి రాజన్న. ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు గంగామణి. లక్ష్మి .తశ్రీన్.చిట్టి. లత. లలిత. విజయ.తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో ఘనంగా సన్మానం



నిర్మల్ డివిజన్ ప్రతినిధి 8,(నిజం చెపుతాం) లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయులందరికీ ప్రిన్సిపల్ కోలరాజు మరియు స్టాఫ్ ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోల రాజు, పీటి సంతోష్, ఏటీపీ నిరోషా, పద్మ, రాగిణి, ప్రత్యూష, శ్రీమ, విజయలక్ష్మి, పుణ్యవతి మరియు తదితర ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలతో పాటు నీలి నర్సయ్య, చిట్యాల సుభాష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



తలమడుగు మర్చి 08 ( నిజం చెబుతాం ) : అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఉండం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ కొత్తపేల్లి మల్లయ్యకు మరియు కొత్తపెల్లి శివయ్య కుటుంబాలని పరామర్శించరు వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు ఇంకా ఏమైనా వైద్య సదుపాయం అవసరమా అని అరా తిశారు అలాగే అదే గ్రామానికి చెందిన షేర్ల పంచ పూల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వేంకన్న యాదవ్, నాయకులు రాంచందర్ దేశ్ ముక్, కొత్తపెల్లి పోతయ్య, మాజీ సర్పంచ్ ఎడిపల్లి లక్ష్మన్న, మైనార్టీ మండల అధ్యక్షులు రఫిక్ తదితరులు

# మహిళలు భయం వీడి అన్ని రంగాల్లో రాణించాలి:ఆత్రం సుగుణక్క








ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 08 (నిజం చెపుతాం)ఆదిలాబాద్:మహిళలు భయం వీడి అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కొమురంభీం కాలనీలో తుడుందెబ్బ,ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మహిళలు చదువుకుని,మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం,వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు.మహిళలకు సమాన అవకాశాలు అందిస్తూ ఉద్యోగ, వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కుమురంభీమ్ కాలనీలో ఆదివాసీ కుటుంబాలు నివసిస్తున్నాయని, వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయటానికి మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కంది మౌన రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక,ఉపాధ్యక్షురాలు ఉయికా ఇందిర,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేశ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



తలమడుగు మర్చి 08 ( నిజం చెబుతాం ) : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ పులాజి బాబా ధ్యాన కేంద్రంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత వెంకట్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు అదేవిధంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకోవడం కోసం సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ఆత్మజ్ఞానంతో పాటు మానసిక ఒత్తిడి నివారణ కోసం ధ్యానం చేయాలని కోరారు అనంతరం ఎస్సై అంజమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల లో ముందుకు వెళ్లాలంటే. తప్పనిసరిగా చదువుకోవాలని కోరారు చదువుతూనే అభివృద్ధి సాధ్యమన్నారు అనంతరం పలువురు మహిళల విజయ గాధలను వక్తలు వివరించారుఈ కార్యక్రమం లో పులాజి బాబా ధ్యాన కమిటీ అధ్యక్షులు సురేష్ రెడ్డి ఉపాధ్యక్షులు అశోక్ ప్రధాన కార్యదర్శి కాటిపేల్లి సునీత రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ ఇంద్రక అనిత రాధమ్మ మీనాక్షి రవీనా అంగన్వాడి టీచర్లు మంజుల రమణ పద్మ తదితరులు పాల్గొన్నారు

# దోపిడీ అసమానతలు లేని మహిళా లోకం కై పోరాడాలి



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మర్చి 08 ( నిజం చెబుతాం ) : అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ (%దీ%) గ్రామములో రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న మరియు మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూఅంతర్జాతీయ మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళ హక్కుల సాధనకై, స్త్రీ పురుష సమానత్వం కోసం, దోపిడీ అసమానతలు లేని సమాజం కోసంఉద్యమించవలసిన అవసరం ఉంది.మహిళలు ఈ రోజులలో మహిళ యొక్క ఆలోచనని కుటుంబం చుట్టుతానే కేంద్రకృతమై ఉంది. తల్లిదండ్రులు, తోబుట్టువులు, పెళ్లి అయినంక భర్త, అత్తింటి వాళ్ళు, పిల్లలు ఒత్తిడితో కూడిన జీవనవిధానంలో ఒడిదుడుకులతో కూడిన సంసారాన్ని నెట్టుకోస్తున్న దృశ్యాలు కళ్ళ ముందే కనిపిస్తున్నాయి. దేశాలు రాష్ట్రాలలో, మారుమూల గ్రామీణ ప్రాంతంలో మహిళలపై హత్యలు, హత్యాచారాలు, మానభంగాలు, మహిళలపై హింస పెరిగుతూనే ఉందని,ఆధునిక సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడానికి సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళ సాధికారత సాదించాల్సిన అవసరం ఉంది. పరిపాలన స్థాయి నుండి నిర్ణయాధికారం మహిళల చేతిలో ఉండడం లేదు. ఆకాశంలో సగభాగం, భూ భాగంలో సగభాగమైన మహిళలకి భూమిపై హక్కులేనటువంటి పరిస్థితి ఉంది.అన్ని రంగాల్లో మహిళలు సమగ్రాభివృద్ధి జరిగినప్పుడే ఈ సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమౌతుందని అయన అన్నారు. ఇందులో పాల్గొన్న మహిమనులు గంగమ్మ, లక్ష్మి, సుజాత, అనిత,అనసూయ, నర్సమ్మ, సాయవ్వ, రాధా, రమ, సవిత తదితరులు పాల్గొన్నారు.

# బైంసా నుండి కత్తిగాం మీదుగా కామోల్ వరకు తార్ రోడ్డు వేయాలని ఆమరణ నిరాహార దీక్ష




నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 08(నిజం చెపుతాం ) బైంసాకు కూత వేటు దూరంలో ఉన్న కత్తిగామ్,కామోల్ వరకు తార్ రోడ్డు వేయాలని కత్తిగామ్ మాజీ సర్పంచ్ డాక్టర్ దేగ్లూర్ రాజు ఈ రోజు కత్తిగామ్ చౌరస్తా వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇప్పటి వరకు మూడు పర్యాయములు టెండర్లు వేసినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదని, కత్తిగామ్, కామోల్ మీదుగా తార్ రోడ్డు వేసినట్లయితే నిజామాబాద్ జిల్లా నందిపేట్ వరకు సుదీర్గా ప్రయాణం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం వెంటనే స్పందించి తార్ రోడ్డు వేయాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ తెలియజేస్తూ,డాక్టర్ దెగ్లూర్ రాజు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాపన్న,మారుతి పటేల్, అడెల్లు,లక్ష్మణ్ పటేల్,ఉప్పొళ్ల పండరి,విట్టల్ పలువురు గ్రామస్తులు మద్దతు ఇవ్వడం జరిగింది.

# మహిళలందరికీ ఘనంగా సన్మానం



**- ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్టు ఏకగ్రీవ తీర్మానం.**
**- ఎంపీడీవో రాధా రాథోడ్**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి 8,(నిజం చెపుతాం) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున లక్ష్మణ చందా మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభలో పాల్గొన్న ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాధా రాథోడ్. ఆమె గ్రామసభలో మాట్లాడుతూ మహిళలు కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని దానికి లక్ష్మణ చందా మండలంలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళా అధికారులే నిదర్శనమని తెలియజేశారు. మహిళలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇంటిల్లిపాది మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అలాగే మహిళలు పౌష్టిక ఆహారం తీసుకుంటూ కుటుంబాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచాలని తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా పారుపల్లిలో మహిళలందరూ గ్రామంలో ప్లాస్టిక్ వాడడం నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఈజీఎస్ సిబ్బందికి ఘనంగా సన్మానం చేసి అందరి సమన్వయంతోమండలాన్ని అభివృద్ధి దశలో నడిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ సెక్రటరీ పీరాజీ .ఏపీఓ ప్రమీల, మహిళ పంచాయతీ కార్యదర్శులు శైలజ, మమత, ప్రియాంక, మేఘన, భాగ్యలక్ష్మి, శ్రీవీణ, రజిని, వనిత, హైమావతి,ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రాము, శేఖర్, నరేష్, భూమెష్, ఆశన్న, ప్రేమల, సరస్వతి, సి ఓ లు సునీత, రమేష్, టి ఏ లు మరియు ఆయా సిబ్బందిలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా హ్యూమన్ రైట్స్ హెల్ప్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 08 (నిజం చెపుతాం) నిజామాబాద్ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ - ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ న్యాయమూర్తి మరియు తెలంగాణ స్టేట్ చైర్మన్ ఎం ఏ సలీం తెలంగాణ స్టేట్ వైస్ ఛైర్మన్ సయ్యద్ హైదర్, తెలంగాణ స్టేట్ ఉమెన్ సెల్ చైర్మన్ షబానా బేగం, తదితరులు గౌరవ సభ్యులు పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల్లో కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారి యొక్క భద్రత, బాల్య కార్మికుల, వివిధ సమస్యల గురించి కొత్తగా వచ్చిన చట్టాల గురించి తెలుసుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే న్యాయసేవ పరంగా మేము ముందుంటామని, మా సంస్థ ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. సోషల్ ఆక్టివిటీస్ లో ముందున్నవారికి సన్మానం చేయడం జరిగింది. దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ - ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ న్యాయమూర్తి మరియు తెలంగాణ స్టేట్ చైర్మన్ ఎంఏ సలీం, తెలంగాణ స్టేట్ వైస్ ఛైర్మన్ శ్రీ సయ్యద్ హైదర్, తెలంగాణ స్టేట్ ఉమెన్ సెల్ చైర్మన్ షబానా బేగం, తదితరులు గౌరవ సభ్యులు పాల్గొనడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల్లో కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారి యొక్క భద్రత, బాల్య కార్మికుల, వివిధ సమస్యల గురించి కొత్తగా వచ్చిన చట్టాల గురించి తెలుసుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే న్యాయసేవ పరంగా మేము ముందుంటామని, మా సంస్థ ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. సోషల్ ఆక్టివిటీస్ లో ముందున్నవారికి సన్మానం చేయడం జరిగింది

# హఠాత్తుగా బాలింత మృతి... మానవతా దృక్పథంతో అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ చేయూత



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)ఉట్నూర్ : మండలంలోని లక్కారం గ్రామంలోని ఆదివాసీ కోలాం తెగకు చెందిన నెల రోజుల బాలింత ఆత్రం శ్రీవిద్య శుక్రవారం రాత్రి హఠాత్తుగా మృతి చెందింది.దీంతో ఆ పసికందుకు తల్లి బంధం దూరమైంది.విషయం తెలుసుకున్న వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రంగా చలించిపోయారు.మానవతా దృక్పథంతో స్పందించి శ్రీవిద్య అంత్యక్రియలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున శ్రీవిద్య తల్లి టెకం లక్ష్మికు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు మెస్రం నగేష్, కనక సుధాకర్, మాజీ సర్పంచ్ మర్సుకొల తిరుపతి,ఏఎంఎస్ షేక్ ఓసామా,తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పొలాలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి

తుంగతుర్తి మార్చ్ 8 నిజం చెపుతాం భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లలో నీరు లేక, ఎస్సారెస్పీ కాల్వలకు జలాలు రాక వరి పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తక్షణమే నష్టపరిహారం అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్యఅన్నారు. శనివారం తుంగతుర్తి మండలం సూర్యతండాలో రైతులకు ఎస్సారెస్పీ నీరు అందించి వరి పొలాలను కాపాడాలని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. నీళ్లు లేక ఎండిపోయిన వంట పొలాలకు ఎకరానికి రూ. 25వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్ మాజీ యం.పి. టి. సి మాన్సింగ్ నాయక్, భారత రాష్ట్ర సమితి నాయకులు లాకావత్ మోహన్ లాల్ నాయక్, గుగులోత్ లావోజీ నాయక్,గుగులోత్ ధర్మా నాయక్, బిక్షం నాయక్, శ్రీను నాయక్, యాదగిరి నాయక్, రాజేందర్, వెంకన్న, జాటోత్ రాము,జి. జేత్య నాయక్,లింగా, దేవా, ధన్సింగ్ మహిళా నాయకులు జాటోత్ కైలా, బానోత్ సరోజ,తారా, సోనా,సుగుణ, సరోజ, నీలా, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హుజూర్ నగర్ మార్చి 8 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ లో స్థానిక టౌన్ హాల్ నందు మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని దృఢ నిశ్చయంతో ప్రత్యేక ప్రిపరేషన్ అవుతున్న మహిళ సోదరీమణుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సమాజంలో స్త్రీ పాత్ర కి ప్రత్యేక స్థానం ఉందని స్త్రీ లేనిదే ప్రపంచ మనుగుడా సాధ్యం కాదని మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ స్త్రీకి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించటం మన ధర్మమని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గంజి శివ ఎడవల్లి వీరబాబు పాల్గొన్నారు

# రావులపెల్లి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



తుంగతుర్తి మార్చ్ 8 నిజం చెపుతాం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపెల్లి యందు మహిళ ఉద్యోగినులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కొనియాడారు. అనంతరం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ టీకేఆర్ లక్ష్మి, సూపర్వైజర్స్ ఉపేంద్ర, రజాల్ బి, ఫార్మసిస్ట్ శోభ రాణి, భారతి, రజిత, రూప , స్వప్న, స్వాతి, కమల, మనీ, నాగమణి , మౌనిక, నాగలక్ష్మి ఆఫ్రిన్, శైలజ, ఆశాలు ఎల్డి కంప్యూటర్ నవీన్, ఆకారపు భాస్కర్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,చారి ,యాదగిరి, పాల్గోన్నారు.

# నందిగామ నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



హుజూర్ నగర్ మార్చి 8 నిజం చెపుతాం న్యూస్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి 4వ తేది రాత్రి బక్కువంతల గూడెం స్టేజి దగ్గర జరిగిన యాక్సిడెంట్లో మృతి చెందిన నందిగామ నరేందర్ కుటుంబాన్ని ఈరోజు గోపాలపురం వెళ్లి పరామర్శించి,10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన హుజూర్నగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీకురి అంజయ్య.ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య. మాజీ సర్పంచ్ సిద్దేల బిక్షం. శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ చీకురి రామయ్య. కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు మాజీ నెంబర్ మాసంపల్లి సైదులు. కాల్వ వేంకటేశ్వరావు (కరెంట్) కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువా చంద్రశేఖర్, తేజావత్ రవి నాయక్, తేజావత్ సైదులు నాయక్, దగ్గుబాటి బాబురావు, కస్తాల సైదులు, చీకురి సతిష్ మాదాసు గోపి మాదాసు శశి, రేమిడాల నర్సింహారావు. నందిగామ సుందరయ్య. నందిగామ వేంకటి తదితరులు పాల్గొన్నారు

# ఎక్కడ మహిళ పుజించబడుతుందో ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుంది...

**- కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత... క్షమయేతి ధరిత్రి.. మహిళ**

**- కనులు తెరిచిన క్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం.. పాకులాడేది మహిళ...!!**

**- కుటుంబం కోసం.. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు తపించే ధన్య జీవి మహిళ.**

**- ఎక్కడ మహిళ పుజించబడుతుందో ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుంది.**

**- మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**- మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి**

కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి, మార్చి 08 ( నిజం చెపుతాం )అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కూచిపూడి గ్రామంలో కూచిపూడి యువరాజ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన లిమహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ లిమహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేయాలని మహిళ లేకుంటే ఈ సృష్టి లేదని ఓర్పుకి, నేర్పుకి, మానవత్వానికి నిదర్శనమైన మహిళ ఈ రోజు సమాజంలో అడుగడుగునా వివక్షకు గురవుతూ అన్ని రంగాల్లో అణచివేయబడుతుందని అన్నారు. ఎక్కడ మహిళ పూజించబడుతుందో అక్కడ సిరిసంపదలు వెల్లివిరియడంతో పాటు ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని అలాంటి మహిళను గౌరవించి సముచిత స్థానం కల్పించాలని రాజకీయ రిజర్వేషన్లతో పాటు అన్ని రంగాల్లో సరియైన స్థానం కల్పించాలని తద్వారా మహిళా సాధికారత సాధన దిశగా



అడుగులు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళా మణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, ముత్యం సతీష్, గోపి, సతీష్, విజయ లక్ష్మి, పద్మ, నాగమణి, స్పందన, రమాదేవి, ఆదిలక్ష్మి, సోమేశ్వరి, త్రివేణి, దుర్గా, కూచిపూడి యువరాజ్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దిర్శించర్లఉప్పలలేవి సెంటినరీ బాపిస్టిచర్చి డెవలప్మెంట్ కు.

**- హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- ఐదు లక్షలు రూపాయల నగదును సొంతంగాఇవ్వటం జరిగింది.**

నేరేడుచర్ల మార్చి, 8 (నిజంచెపుతాంన్యూస్): దిర్శించర్ల గ్రామం ఉప్పలలేవి సెంటినరీ బాపిస్ట్ చర్చికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐదు లక్షల రూపాయల చర్చి డెవలప్మెంట్ కొరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత గా ఐదు లక్షల రూపాయల నగదు ఇచ్చారు. దిర్శించర్ల గ్రామంలో ఉప్పలలెవి సెంటినరీ బాపిస్టి చర్చి కోసం గతంలో హామీ ఇచ్చిన మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐదు లక్షల రూపాయల సొంత గా ఇవ్వటం జరిగింది . శనివారం రోజున ,ఐదు లక్షల, రూపాయల ఆ నగదును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతంచిన్న వెంకటరెడ్డి, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ , ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ పి. డేవిడ్ శ్యామ్ కి చర్చిడెవలప్మెంట్ కొరకుఅందించడం జరిగింది. ఈకార్యక్రమంలోమాజీజెడ్పిటిసిరాపోలునరసయ్య,నేరే డుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు , మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ , ఉప్పల లేవి సెంటినరీ బాపిస్ట్ చర్చి ఫాదర్ పి .శ్యామ్ డేవిడ్ ,మార్కెట్ డైరెక్టర్ పగిడిపాటి సైదిరెడ్డి, జొన్నలగడ్డ సైదులు, రాపోలు అబ్రహం, దేవయ్య,తుర్క వెంకటేశ్వర్లు, ఉప్పలలేవి సెంటినరీ



బాపిస్తే చర్చి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు...

**- జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సన్మానం.**

**- జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నాగేశ్వరావు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల మార్చి 8 (నిజం చెపుతాం న్యూస్):హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిహుజూర్నగర్ నియోజకవర్గ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సరికొప్పుల నాగేశ్వరరావు సమక్షంలో స్థానిక ఆశ వర్కర్లకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగినది వీర మహిళలు



కుస్థానికంగా వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళకుఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర గారు మాట్లాడుతూ మన జీవితంలో మహిళ ఎంతో ప్రాముఖ్యత ఉంది ఎంతోమంది దేవతలను పూజించే మన దేశంలో మహిళలను దేవతల కొలవాలని జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేకంగా వీర మహిళ విభాగాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మి . సరికొప్పులలో నాగేశ్వరరావు . కొమ్మరాజు శ్రీను. తిగుళ్ల సాయిచరణ్. అంజి.ప్రవేట్ టీచర్ లీల. యమున. నాగమణి. వర లక్ష్మి. రవళి. రమణ. దేవీ. శైలజ , ఆశ వర్కర్లు . తులసి. సీత. సునత. రజిత. మంజుల. పావని. రాజ్యం. యశోద. విజయనిర్మల. గురువమ్మ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు ?.

# సంస్థ డైరెక్టర్ ను సన్మానించిన ఉద్యోగులు..

హుజూర్ నగర్ మార్చి 8 నిజం చెపుతాం న్యూస్ ఉమెన్ ఎంపవర్మెంట్ కు సాదృశ్యంగా నిలిచిన డైరెక్టర్ శ్రీమతి మల్ రెడ్డి అనూష మహిళా సాధికారికతకు వారు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో నే సంస్థ స్థాపనబ్యూటిషియన్, టైలరింగ్, ప్రీ ప్రైమరీ,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ మరియు కంప్యూటర్ వంటి టెక్నికల్ విద్యలను కార్పొరేట్ స్థాయిలో అతితక్కువ ఫీజులతో విజయవంతంగా అందిస్తున్న వైనం.వేసవి సెలవులలో విద్యార్థులకు ప్రత్యేకంగా 30 రోజుల క్రాష్ కోర్సుల నిర్వహణ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ లింగగిరి రోడ్ లో గల అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్ ఫాకల్టీ మరియు విద్యార్థులు ఆ సంస్థ



యొక్క డైరెక్టర్ శ్రీమతి మల్ రెడ్డి అనూష ని శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మహిళలు వారి స్వశక్తి తో కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడే స్థాయికి ఎదగాలని మహిళలకు అదుబాటులో కి ఈ కోర్సులను అతి తక్కువ ఫీజు తో నేర్పించటమే కాక లిజాతీయ స్థాయిలో గుర్తింపుఉన్న సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని. అదే విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ లివేసవి సెలవులలో 30 రోజుల క్రాష్ కోర్సులతో పాటు లిస్పోకెన్ ఇంగ్లీష్ ఉచితంగాఅందిస్తున్నామని ఈ చక్కని అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని ఆకాంక్షకించారు.

# జానపహాడ్ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



**- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమహిళలను ఘనంగా సన్మానం**

**- ఇందిరమ్మ లబ్ధిదారుల పట్టాలు పంపిణీ .**

పాలక వీడు మార్చి, 8( నిజం చెపుతాంన్యూస్):పాలకవీడు మండలం జానపాడు గ్రామపంచాయతీ పరిధిలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమం లో డ్వాక్రా మహిళా గ్రూప్ లీడర్ ఉమాదేవి ని అంగన్వాడీ టీచర్స్ వసుంధర నిర్మల ను సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహిణి లకు కు ఇండ్ల మంజూరు పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు . ఎన్ . వి. సుబ్బారావు,మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాజీ జడ్పీటీసీ మోతిలాల్ ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు,కూరపాటి కోటయ్య, బీసీ సెల్ నాగయ్య ,యూత్ కాంగ్రెస్ వెచ్చలా శ్రీకాంత్ ,అంబటి శేషు, మైనారిటి నాయకులు బాలసైదా, చంటి ,మంద సైదులు, మల్లేష్ ,ఉమ ,రామావత్ గోపాల ,కృష్ణ ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కొత్త తండాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు మహిళలకు పంపిణీ చేశారు.

# గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్ నగర్ మార్చి 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు